జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 192 విశాఖపట్నం సోమవారం 13 మార్చి 2023 8 పేజీలు వెల : 5.00

# కాంగ్రెస్ నన్ను సమాధి చేయాలని చూస్తుంది

## దేశప్రజలే నాకు రక్షణ కవచం: మోదీ




హుబ్లి: లండన్ పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హుబ్లి పర్యటనలో స్పందించారు. భారతదేశ ప్రజాస్వామ్యంపై లండన్‌లో ప్రశ్నలు లేవనెత్తడం దురదృష్టకరమని అన్నారు. కర్ణాటక ప్రజలు ఇలాంటి వ్యక్తులకు దూరంగా ఉండాలని సూచించారు. హుబ్లీలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించేందుకు, జాతికి అంకితం చేసేందుకు ప్రధాని ఆదివారంనాడు హుబ్లీ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యమే కాకుండా, ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని అన్నారు. అయితే కొందరు వ్యక్తులు దేశ ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు లేవనెత్తడం, దాడి చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య విలువలకు హాని చేసే శక్తి ఎవరికీ లేదన్నారు.రాహుల్ గాంధీ గత వారంలో లండన్‌లో బ్రిటిష్ పార్లమెంటేరియన్లతో జరిగిన కార్యక్రమంలో భారతదేశంలో విపక్షాల గొంతు వినిపించనీయకుండా చేస్తున్నారని అన్నారు. పార్లమెంటులో మైకులు మంచి కండిషన్‌లో ఉన్నప్పటికీ విపక్ష నేతలు మాట్లాడుతుంటే స్విచ్ఛాఫ్ అయి ఉంటాయని అన్నారు. న్యాయవ్యవస్థతో సహా దేశంలోని వ్యవస్థలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. తనతో సహా పలువురు రాజకీయనేతలపై నిఘా ఉందన్నారు. కాగా, రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. పదేపదే ఎన్నికల్లో ఓటమి చవిచూస్తుండటంతో విదేశాల్లో దేశ ప్రతిష్టపై బురదచల్లే ప్రయత్నం రాహుల్ చేస్తున్నారని మండిపడ్డారు.

**మరోసారి తిప్పికొట్టిన రాహుల్..**

కాగా, బీజేపీ నేతల వ్యాఖ్యలను రాహుల్ మరోసారి తిప్పికొట్టారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి సాధించిన ప్రగతి ఏమీలేదంటూ ప్రధాన మంత్రే స్వయంగా పదేపదే దేశాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారని అన్నారు. ఇది మన తల్లిదండ్రులను, వారి తల్లిదండ్రులను, మొత్తంగా ప్రతిభారతీయుడిని అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. తానెప్పుడూ దేశాన్ని తక్కువ చేసి మాట్లాడలేదని, ఆ పని ఎప్పుడూ చేయనని తెలిపారు. అయితే తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి మాట్లాడటమే బీజేపీ పనిగా పెట్టుకుంటుందని అన్నారు.

## మన ప్రయాణం ఎప్పటికీ
# ఇలాగే కొనసాగాలి..
## 12వ వార్షికోత్సవంలో జగన్



తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని ఆదివారం 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలను నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు, రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవంపై సీఎం జగన్ ట్వీట్ చేశారు.'గత 12 ఏళ్లుగా నా ఈ ప్రయాణంలో నాతో నిలబడి, నాకు వెన్నుదన్నుగా ఉన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మన పార్టీ జెండాను తమ గుండెగా మార్చుకున్న నా కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు. మన ప్రయాణం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతూ ఉండాలని కోరుకుంటున్నాను" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## ప్రతి ఎన్నిక మాకు అగ్ని పరీక్షే: కేంద్ర ఎన్నికల సంఘం



బెంగళూరు: ప్రతి ఎన్నిక తమకు అగ్నిపరీక్షేనని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. గత 70 ఏండ్ల కాలంలో ఇలాంటి అగ్నిపరీక్షలు ఎన్నో ఎదుర్కొన్నామని ఆయన తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అక్కడికి వెళ్లి పరిస్థితులను పరిశీలిస్తున్నది. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన కసరత్తు చేస్తున్నది. ఈ క్రమంలో కర్ణాటకలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తారా..? అన్న మీడియా ప్రశ్నకు సీఈసీ రాజీవ్‌కుమార్ స్పందించారు. తమకు ప్రతి ఎన్నిక అగ్నిపరీక్షేనని చెప్పారు. అయినా గత 70 ఏండ్లుగా ఎన్నో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇటీవల జరిగిన త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిసి మొత్తం 400 అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా 17 సార్లు పార్లమెంట్ ఎన్నికలు, 16 సార్లు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఎప్పుడు ఎన్నిక జరిగినా ఫలితాలు అందరి ఆమోదం పొందాయని, ఒకరి నుంచి ఒకరికి శాంతియుతంగా అధికార మార్పిడి జరిగిందని చెప్పారు. కాగా, కర్ణాటక అసెంబ్లీ గడువు ఈ ఏడాది మే 24 వరకు ఉన్నది. అంటే ఆలోపు అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది.

# నన్ను తిట్టండి: పవన్



మంగళగిరి: "నన్ను తిట్టండి.. కానీ కులాన్ని తక్కువ చేయవద్దు. ఇతర కులాలవారితో కొంచెం ప్రేమగా మాట్లాడండి. చనిపోయాక విగ్రహాలు పెట్టడం కాదు. బతికున్నప్పుడు తోడు నడవాలి" అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. కాపుల దగ్గర ఆర్థిక బలం తక్కువని, సంఖ్యాబలం ఉన్నా ఐక్యత లేదని అన్నారు. సమాజంలో కులాలను విడదీసేవారు ఎక్కువగా ఉన్నారని మండిపడ్డారు. అట్టడుగు వర్గాలను ఎవరైతే భుజాలపై పెట్టుకుంటారో.. అప్పుడే నాగరికత వెల్లివిరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాపులు పార్టీలను నడపలేరని ఎవరైనా అంటే.. చెప్పు తెగేలా సమాధానం చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లు, కుట్రలు, కుతంత్రాలు లేని రాజకీయం లేదని, వీటన్నిటినీ ఎదుర్కోవడానికి సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చానని ప్రకటించారు. తాను మెత్తటి మనిషిని కాదని హెచ్చరించారు. సంఖ్యాబలం ఉన్నా ఇంకా రిజర్వేషన్ల ( ) కోసం అడుక్కునే పరిస్థితి ఉందని పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఆదివారం కాపు సంక్షేమ సేన ప్రజాప్రతినిధులతో భేటీలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు

**నేను భయపడే వ్యక్తిని కాదు**

"రాయలసీమలోని మైన్స్ అన్నీ సీఎం కుటుంబం చేతిలోనే ఉన్నాయి. రాయలసీమలో బలిజలు గొంతు ఎత్తలేరు. దానికి కారణం భయం కాదు.. ఐక్యత లేకపోవడం. ఐక్యత ఉంటేనే రాజ్యాధికారం సాధ్యం. నన్ను నా సామాజికవర్గం వాళ్లతోనే తిట్టిస్తున్నారు. నేను ఓడిపోతే కాపులు తొడగొట్టారు. మీరుమీరు కొట్టుకు చావండి అన్నట్లుగా అధికార పార్టీ వైఖరి ఉంది. దీనిని గుర్తించనంత వరకు రాజ్యాధికారం అనే విషయం మర్చిపోండి.

## జానపద కళాకారులు నా వస్తువులు దొంగిలించారు.. తేజ్‌ప్రతాప్ ఫిర్యాదు

పాట్నా: ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు, బీహార్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచారు. జానపద కళాకారులు విలువైన తన వస్తువులను దొంగిలించారని ఆయన ఆరోపించారు. హోలీ రోజున పాట్నాలోని తన ప్రభుత్వ బంగ్లాలో రూ.5 లక్షల విలువైన వస్తువులను వారు చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని బృందావనానికి చెందిన కళాకారులు దీపక్ కుమార్, మరో ఐదుగురు కలిసి ఈ దొంగతనం చేసినట్లు కంప్లైంట్‌లో పేర్కొన్నారు.కాగా, మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ అనుచరుడు మిసాల్ సిన్హా ఈ నెల 10న సచివాలయం పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని బృందావనానికి చెందిన జానపద కళాకారులు హోలీ సందర్భంగా మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ నివాసానికి వచ్చి ప్రదర్శన ఇచ్చారని తెలిపారు. ఈ నెల 9న వారు తిరిగి వెళ్లిన తర్వాత తేజ్ ప్రతాప్‌కు చెందిన రూ.5 లక్షల విలువైన వస్తువులు మాయమయ్యాయని చెప్పారు. ఈ వస్తువుల గురించి ఆ కళాకారులను అడిగినప్పటికీ ఏమీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.మరోవైపు మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ అనుచరుడు మిసాల్ సిన్హా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సచివాలయం పోలీస్ స్టేషన్ అధికారి భగీరథ ప్రసాద్ తెలిపారు. అయితే బృందావనం జానపద కళాకారులు ఏ వస్తువులు చోరీ చేశారో అన్నది ఆ ఫిర్యాదులో పేర్కోలేదని అన్నారు. ఈ చోరీపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



## ఒడిశాలో 59 హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా కేసులు

భువనేశ్వర్: దేశంలో ఇన్‌ఫ్లూయెంజా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. హాంకాంగ్ వైరస్ పిలుచుకునే హెచ్3ఎన్2 వైరస్ కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈ ఫ్లూ కేసులు నమోదు కాగా.. మరణాలు కూడా సంభవించాయి. వైరస్ కారణంగా ఇప్పటివరకు ఆరుగురు చనిపోయారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే ప్రభుత్వం మాత్రం ఇద్దరు మృతిచెందగా జనవరి 2 నుంచి మార్చి వరకు 5,451 కేసులు నమోదయ్యాయని తెలిపింది. కాగా, ఒడిశాలో గత రెండు నెలల్లో 59 హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. **(మిగతా 2లో..)**

# నేటి నుంచి రెండో విడతపార్లమెంట్ సమావేశాలు..

## అఖిలపక్షంతో సమావేశమైన రాజ్యసభ చైర్మన్



ఢిల్లీ: ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్కర్ ఆదివారం ఢిల్లీలోని తన నివాసంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ బడ్జెట్ రెండో విడుత సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి విడుత బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇక రెండో విడుత సమావేశాలు సోమవారం నుంచి మొదలై ఏప్రిల్ 6వ తేదీ వరకు కొనసాగనున్నాయి. దాదాపు నెల రోజుల తర్వాత సమావేశాలు మళ్లీ ప్రారంభమవుతున్నాయి.సోమవారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023-24 సంవత్సరానికి జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంత బడ్జెట్‌ను సైతం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. మరో వైపు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానుండడంతో విపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోమవారం ఉదయం సమావేశంకానున్నాయి.పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో ఉదయం 10గంటలకు విపక్ష నేతలు సమావేశం కానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు సమావేశమై పార్టీ వ్యూహంపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నేతలే లక్ష్యంగా దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం, అదానీ గ్రూప్‌పై ఆరోపణలు, చైనాతో సరిహద్దు ప్రతిష్టంభన, ధరల పెరుగుదల, నిరుద్యోగం తదితర సమస్యలపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్నాయి.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# అందరికీ అందుబాటులో పెయిన్ మేనేజ్‌మెంట్ వైద్య చికిత్సలు



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: అత్యాధునిక వైద్య విధానంలో దీర్ఘ కాలిక నొప్పులను మందులు, ఇంజెక్షన్ల ద్వారా చికిత్స చేస్తామని డాక్టర్ ఎన్.దీపక్ చెప్పారు. రాజమండ్రి ఆర్యాపురం లో డా. ఎన్. దీపక్,ఆధ్వర్యం లో దీపక్ పెయిన్ మేనేజ్మెంట్ సెంటర్ పెయిన్ డిపార్ట్మెంట్ జనరల్ మెడిసిన్ డిపార్ట్మెంట్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆసుపత్రిని ఆదివారం డాక్టర్ వాసిరెడ్డి ప్రసాద్ డాక్టర్ పావురి మధు ప్రారంభించారు. పెయిన్ డిపార్ట్మెంట్ ను ప్రఖ్యాత పెయిన్ స్పెషలిస్ట్ డా. మురళీధర్ జోషి,డా. ప్రజ్ఞ నిర్వహించే జనరల్ మెడిసిన్ డిపార్ట్మెంట్ ని ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డా.ఎస్.ఎస్. ఆర్.మూర్తి ప్రారంభించారు. ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ని రాజమండ్రి ఐ.ఎమ్.ఏ అధ్యక్షులు డా. వై. గురు ప్రసాద్, రాజమండ్రి ఐ.ఎమ్.ఏ సెక్రటరీ డా. పి.విజయ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్, డాక్టర్ ప్రజ్ఞ ఈ.ఎన్.టి.స్పెషలిస్టు డాక్టర్ చాణక్య మాట్లాడారు. ఇందులో అత్యాధునా తన విధానంలో నడుము నొప్పి, సయాటిక, మెడ నొప్పి, దీర్ఘకాలిక నొప్పులకు మందులు,ఇంజక్షన్ లు ద్వారా చికిత్స చేస్తామని, వీలైనంత వరకు శస్త్ర చికిత్స అవసరం లేకుండా వైద్యం చేయనున్నట్లు వెల్లడించారు. ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరఫీ, కూల్డ్ రేడియో ఫ్రీక్వెన్సీ నెర్వ్ అబ్లేషన్ ద్వారా మోకాళ్ళ నొప్పులు, నరాల నొప్పులు, సర్జరియే ర్వాత నొప్పులు, క్యాన్సర్ నొప్పులు, అల్ట్రాసౌండ్ ఫ్లోరోస్కోపే ఉపయోగం ద్వారా ఇంజెక్షన్ లు చేస్తామని డాక్టర్ దీపక్ చెప్పారు. ఇదే ఆసుపత్రి లో డా. కె. ప్రజ్ఞ ( జనరల్ మెడిసిన్), బి.పి, షుగర్, ఊపిరితిత్తుల సమస్యలు, రక్తహీనత, చర్మవ్యాధులు, రుమటాలజీ మొదలగు అన్ని సమస్యలకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ.ఎన్.టి. స్పెషలిస్టు డాక్టర్ సామవేదం ఉదయు చాణుక్య ఆధ్వర్యంలో నిర్వహించే రాజమండ్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కల్ బేస్ మరియు ఇ.ఎన్.టి (అర్ ఐ ఎస్ ఈ ) హాస్పటల్ కూడా ఘనంగా ప్రారంభమైంది. ఈ హాస్పి టల్ ని . డా. వాసిరెడ్డి ప్రసాద్, డా. పాతురి మధు ప్రారంభించారు. ఇ.ఎన్.టి. డిపార్ట్మెంట్ ని ప్రఖ్యాత ఇ.ఎన్.టి. సర్జన్ డా. జి.ఎన్.యస్.మూర్తి, ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్, రంగరాయ మెడికల్ కాలేజ్ ప్రారంభించారు. ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ని రాజమండ్రి ఐ.యమ్.ఎ. అధ్యక్షులు, డా. వై. గురుప్రసాద్, రాజమండ్రి ఐ.యమ్.ఎ సెక్రెటరీ డా. పి. విజయు భాస్కర్ ప్రారంభించారు. ప్రపంచ ప్రఖ్యాత స్కల్ బేస్ సర్జన్డ్. జానకి రామ్, తిరుచిరపల్లి వద్ద శిక్షణ పొందిన డా. చాణుక్య మాట్లాడుతూ అత్యాధునిక వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే తపనతో రైజ్ హాస్పిటల్ ప్రారంభించామని, ఇందులో సాధారణ ఇ.ఎన్.టి ఆపరేషన్లతో పాటు క్లిష్టమైన ముక్కు, స్కల్ బేస్ సర్జరీలు నైపుణ్యంతో చేయబడునని తెలిపారు. అలెర్జీ, తల తిరుగుట, గురక సమస్య మరియు నవజాత శిశువులకు వినికిడి సమస్యలు, పరీక్షలు చికిత్స లభించును అని తెలిపారు. అందరికీ అందుబాటు చార్జీలతో తమ వైద్య సేవలు ఉంటాయని వైద్యులు తెలిపారు.

# 60 సంవత్సరాలలో చేసిన అప్పులు ఐదు సంవత్సరాలలోనే చేస్తున్నారు: జస్టిస్ బి.చంద్రకుమార్




గుంటూరు మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత 60 సంవత్సరాలలో చేసిన అప్పులు కన్నా ఎక్కువగా గత ఐదు సంవత్సరాలలో చేశాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ పేర్కొన్నారు. ఆదివారం గుంటూరులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో హోటల్ గ్రాండ్ నాగార్జునలో రాజ్యాంగ వ్యవస్థలు – పరిరక్షణ పై జరిగిన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. జస్టిస్ బి.చంద్రకుమార్ ప్రసంగిస్తూ చట్టసభలలో ఎలాంటి చర్చ జరగకుండానే మూజువాణి ఓటింగ్ తో చట్టాలు రూపొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో డబ్బు పాత్ర గణనీయంగా పెరిగిందన్నారు. సమాజ హితం కోరే లక్ష్యాలకు బదులుగా ధన సముపార్జనే ధ్యేయంగా నేటి పాలకులు పాలిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు ఓటర్లుగా ఉన్న శాసనమండలి ఎన్నికలలో కూడా ఓటుకు 5వేల రూపాయలు ఇవ్వడాన్ని, తీసుకోవటాన్ని తీవ్రంగా ఖండించారు. కుల,మత,ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా ప్రధాన రాజకీయ పార్టీలు ఓట్లు దండుకుంటున్నారన్నారు. శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ దామాషా ఎన్నికల పద్ధతి అమలు చేస్తేనే ధన రాజకీయాలు అంతమౌతాయని, ఎన్నికలలో కులం,మతం ప్రభావాలు తగ్గుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరలిజం, లౌకికవాదానికి తిలోదకాలు ఇచ్చేయన్నారు .స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్ ఆవిర్భిస్తేనే ఎన్నికల అక్రమాలకు అడ్డుకట్ట వేయగలమన్నారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమౌతుందన్నారు. విద్వేష రాజకీయాలు,విభజన రాజకీయాలు కొనసాగుతున్నాయన్నారు. సమర్ధత కన్నా విధేయతకే ప్రాధాన్యత నిస్తున్నారని,అన్ని వ్యవస్థలు విచ్చిన్నమౌతున్నాయని, ,సీఎంఓ లే పాలన కొనసాగిస్తున్నాయన్నారు .ముఖ్యమంత్రి వ్యవస్థ మినహా ఉపముఖ్యమంత్రులు, మంత్రులు,శాసనసభ్యులు నామమాత్రంగా మారుతున్నారని వివరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రముఖ న్యాయ కోవిదులు ప్రొ”యన్.రంగయ్య ప్రసంగిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించుకోవాలన్నారు. ఫెడరల్ స్ఫూర్తిని తగ్గిస్తూ అధ్యక్ష తరహా పాలన వైపు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థ,న్యాయ వ్యవస్థ,శాసన వ్యవస్థలు రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలోనే వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఏ.ఆర్ సుబ్రహ్మణ్యం, బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్,మానవతా చైర్మన్ రమేష్,ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యాష సుబ్బారావు,విఆర్ఓ సంస్థ సెక్రటరి వేళ్లంగిని,అడ్వకేట్స్ నర్రా శ్రీనివాసులు,రజనీ,అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,జన విజ్ఞాన వేదిక నేత కోట వెంకటేశ్వర రెడ్డి తదితరులు ప్రసంగించారు.

## గోకవరం లో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం



గోకవరం ప్రజా పాలన మార్చి 12: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ . 12ఏళ్ల క్రితం ముళ్ళ బాటతో మొదలై..ఎన్నో అవమానాలు నిందలు దుష్ప్రచారాలు కష్టాలు నష్టాలు పోరాటాలు దాటి నేడు ప్రజలకు సుపరిపాలన అందుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 వ వసంతంలోకి అడుగుపెట్టడం చాలా సంతోషించదగ్గ విషయమని,వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనే ధ్యేయంగా 12 మార్చి. 2011న జగన్ మోహన్ రెడ్డి ముందు అడుగు వేశారని వరసాల ప్రసాద్ సుంకర్ వీరబాబు అన్నారు. 2014లో పార్టీ ఓడిన..ఐదేళ్లు జనంలోనే ఉండి జగన్ 2019లో పార్టీనీ అధికారంలోకి తీసుకువచ్చారని,ఈ జండా పుట్టి నేటికీ 13ఏళ్లని పూర్తి చేసుకున్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరసాల ప్రసాద్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మండల సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్ కర్రీ సురా రెడ్డి పోలేటి రాంప్రసాద్ చింతల అనీలు ట్రాక్టర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మహంకాళి అమ్మవారి తిరునాళ్ల సంధర్బంగా పూజలు నిర్వహించిన డా.చదలవాడ



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి): ఇస్సపాలెం శ్రీ మహంకాళి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా పట్టణం లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసినటువంటి ప్రభల వద్ద నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ....నియోజకవర్గమంతా పాడిపంటలతో సుభిక్షంగా,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒడిశాలో 59 హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా కేసులు

(మొదటి పేజీ తరువాయి)

జనవరి, ఫిబ్రవరి నెలల్లో మొత్తం 225 నమూనాలను సేకరించామని, అందులో 59 మందికి వైరస్ నిర్ధారణ అయిందని అధికారులు తెలిపారు. వారిలో సాధారణంగా సీజనల్ వ్యాధుల్లానే వారిలో లక్షణాలు ఉన్నాయని, వాటికి తోడు జర్వం, దగ్గు కూడా ఉన్నాయని వెల్లడించారు. ఇతర ఇన్ఫ్లుయెంజా రకాలతో పోల్చుకుంటే ఈ హెచ్3ఎన్2 సబ్?టైప్ కాస్త తీవ్రంగా వ్యాపిస్తోంది. దీని వల్లే దేశంలో జర్వం కేసులు నానాటికీ పెరుగుతున్నాయని కేంద్రం భావిస్తున్నది. హెచ్3ఎన్2 ప్రాణాంతకం కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే తప్పకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ఇన్?ఫ్లుయెంజా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రభుత్వం సూచించింది.

ఇన్ఫ్లుయెంజా వైరస్ లక్షణాలు

హెచ్3ఎన్2 ఇన్?ఫ్లుయెంజా సోకిన వారికి 3 నుంచి 5 రోజుల వరకు జ్వరం ఉంటుంది. అయితే దగ్గు మాత్రం మూడు నుంచి ఐదు వారాల వరకు కొనసాగే అవకాశం ఉంది. అంటే జ్వరం తగ్గినా దగ్గు మాత్రం ఉంటుంది. గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలు ఉంటాయి. కొందరికి శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బందులు ఎదురుకావొచ్చని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వెల్లడించింది.

ఎలా వ్యాప్తి చెందుతుందంటే..

హెచ్3ఎన్2 ఇన్?ఫ్లుయెంజా సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపరల ద్వారా ఎక్కువగా ఇది వ్యాపిస్తుంది. అలాగే తుంపరలు ఉన్న ప్రదేశాన్ని ఎవరైనా తాకి తమ ముక్కు, నోటిని చేతిలో ముట్టుకున్నా కానీ అలాంటి వారికి కూడా ఈ హెచ్3ఎన్2 ఇన్?ఫ్లుయెంజా వైరస్ సోకే ప్రమాదం ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చేతులను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. తరచూ సబ్బు, నీటితో కడుక్కోవాలి.

జనాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముఖానికి మాస్కు ధరించాలి.

దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తుంపరలు బయటికి రాకుండా నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి.

నీటితోపాటు ఇతర ద్రవాలు ఎక్కువగా తీసుకుంటూ హైడ్రేటెడ్?గా ఉండాలి.

ముఖం, ముక్కును చేతులతో తాకకూడదు, బహిరంగ ప్రదేశాల్లో అసలు ఉమ్మకూడదు.

## ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమంలోకి ఏపీసీపీఎస్ఈఏ

**నేడు బొప్పరాజుతో నేతల చర్చల అనంతరం స్పష్టత**

విజయవాడ, మార్చి 11: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుట్టిన ఏపీ జేఏసీ అమరావతితో కలసి పయనించేందుకు ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం(ఏపీసీపీఎసఈఏ) సిద్ధమవుతోంది. అధికారికంగా ఇంకా ప్రకటించకపోయినా, దీనిపై ఆదివారం స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ఉద్యోగులను మభ్యపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తెరపైకి తెస్తోన్న బీపీఎసను సీపీఎస్ ఉద్యోగుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఏపీజేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా సీపీఎస్ రద్దు అంశాన్ని కూడా చేర్చింది. బీపీఎసను అంగీకరించేది లేదని ప్రభుత్వానికి తేల్చిచెప్పింది. దీంతో తాము కూడా ఏపీజేఏసీ అమరావతితో కలిసి పయనించాలని ఏపీసీపీఎసఈఏ అగ్రనేతలు రొంగలి అప్పలరాజు, కె.పార్థసారథి భావిస్తున్నారు. ఆదివారం బొప్పరాజుతో ఏపీసీపీఎసఈఏ నేతలు చర్చలు జరపనున్నారు. సీపీఎస్‌పై ఆయన వైఖరి తెలుసుకున్నాక ప్రకటన చేయాలని భావిస్తున్నారు.

## మధిర రైల్వే స్టేషన్లో కోణార్క్‌రైల్లో గంజాయి పట్టివేత



మధిర మార్చి12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఎక్సైజ్ పోలీసులు దాడులు పట్టుబడ్డ గంజాయి పట్టివేతమధిర రైల్వే స్టేషన్లో ఆదివారం ఉదయం బొంబాయి నుంచి భువనేశ్వర్ వెళుతున్న కోణార్క్ ఎక్స్ప్రెస్ రైల్లో 65 కేజీల ఎండు గంజాయిని ఎక్సైజ్ పోలీసులు జి ఆర్ పి కలిసి పట్టుకున్నారు. మధిర రైల్వే స్టేషన్ లో కోణార్క్ రైల్లో ఎక్సైజ్ పోలీసులు జనరల్ బోగీని తనిఖీ చేస్తుండగా భోగిలోంచి గంజాయి బ్యాగులు రైల్వే ట్రాక్ పై నిందితులు విసిరివేసి పారిపోయారు. 65 కిలోల ఎండు గంజాయి బ్యాగులను ఎక్సైజ్ పోలీసుల స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఎక్సైజ్ సి ఏ నాగేశ్వరావు వెల్లడి చేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ జి ఆర్ పి ఎఫ్ పోలీస్ పాల్గొన్నారు

## పంట పొలాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు



ఎర్రుపాలెం మార్చి11 ప్రజాపాలన ప్రతినిధిఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో సాగవుతున్న పంటలను, వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేస్తున్న 9 పంటల ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి ఎం విజయనిర్మల పరిశీలించారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులను, మొక్కజొన్నలు కత్తెర పురుగును గమనించడం జరిగిందని వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు తెలియజేశారు. నత్రజని ఎరువును మోతాదుకు మించి వాడడం వల్ల వరిలో అగ్గి తెగులు వ్యాప్తి చెందుతుందని కావున నత్రజని ఎరువును ద్రవరూపంలోమొక్కలకు అందించినట్లయితే మొక్కలు నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటాయని తెలిపారు. మొక్కలకు నీటి ఆవశ్యకతను బట్టి తడులను అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ కొండూరి విజయ్ భాస్కర్ రెడ్డి వ్యవసాయ సాంకేతిక జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఖమ్మం శ్రీ రాజురేమిడిచర్ల గ్రామ సర్పంచ్ చిన్నం రాజు పురుషోత్తం రాజుసాంబశివరావు, ఏఈవోలు దాత్రి, సాయి ,గ్రామ రైతులు పాల్గొన్నారు

## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి రామాలయం అధ్యక్షుడిగా ప్రసాద్



మధిర మార్చి 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు రామాలయం పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో రామాలయ అభివృద్ధికి కృషి చేయాలని వారు తెలిపారు నూతన పాలకు వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ రాములవారి కళ్యాణానికి నూతన పాలకవర్గానికి సొసైటీ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు బక్కీ కృష్ణ ప్రసాద్ దాత శ్రీ సీతా రామచంద్ర వారి ఆశీస్సులతో.శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణ మహోత్సవం శ్రీరామనవమి సందర్భంగా పందిరి ఏర్పాటుకు 10000రూ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ పల్లెపోతు ప్రసాద్ అందించనున్నట్టు మధిర సొసైటీ అధ్యక్షులు శ్రీ బిక్కి కృష్ణ ప్రసాద్ తెలియజేశారు అనంతరం పాలకవర్గంం సభ్యులు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుకు చిర్ను సన్మానం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయములో అభివృద్ధిలో అందర్నీకలుపుకుంటూ వెళ్తామనితెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు బయలుదేరిన ఎన్నికల సిబ్బంది



వికారాబాద్ బ్యూరో 12 మార్చి ప్రజాపాలన : జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి, ఎన్నికల సామాగ్రితో తమ తమ పోలింగ్ కేంద్రాలకు బయలుదేరిన ఎన్నికల సిబ్బంది. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్. మొత్తం 17 మండలాలలో 18 పోలింగ్ కేంద్రాలు, వికారాబాద్ మండలంలో 2 పోలింగ్ కేంద్రాలు.

## శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మాధవానంద సరస్వతి పీఠం స్వామి



శ్రీకాలహస్తి ప్రజాపాలన:దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా మాధవానంద సరస్వతి పీఠం స్వామి వారు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం దర్శనానికి విచ్చేసిన్నారు వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ దక్షిణ మూర్తి సన్నిధి వద్ద శ్రీకాళహస్తీశ్వర పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని ,తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు మరియు దేవస్థానం వేద పండితులు మారుతి శర్మ, దేవస్థాన సిబ్బంది ఏపిఆర్ఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో బాక్సింగ్ క్రీడను అభివృద్ధి చేయాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 12 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా కలెక్టర్ అయిన శివశంకర్ లోతేటి ఐఏఎస్ ని పల్నాడు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అయిన బాలాజీ నాయక్ కలిసి మన జిల్లాలో బాక్సింగ్ క్రీడను అభివృద్ధి చేయలని పిల్లలలో ఆ స్పోర్ట్స్ స్పిరిట్ ని కలిగించాలని కోరారు. చాలా మంది క్రీడాకారులు ఆర్థిక సమస్య వల్లనో సరైన శిక్ష లేకపోవనో వెనుకబడి ఉన్నారని ఈ బాక్సింగ్ క్రీడను మన జిల్లాలో క్రీడలో ఆశక్తి ఉన్నా ప్రతి ఒక్క విద్యార్థికి ఈ అవకాశం దక్కాలని ,మరియు సాధన చేయడనికి పరికరాలు కూడా ఉండాలని జిల్లా కలెక్టర్ ని తెలిపామని అన్నారు ,దానికి ఖచ్చితంగా ఈ క్రీడను అభివృద్ధి చేయడనికి సహకరిస్తానని విద్యాతో పాటు క్రీడను కూడా రాణించాలని శివశంకర్ లో తే టి అన్నారు అని తెలిపారు.

## జగనన్న కాలనీ ఇళ్లకు ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలి




పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 12 (ప్రజా పాలన ప్రతినిధి): జగనన్న కాలనీ ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులకు ఏప్రియల్ వరకు కాలువల ద్వారా నీళ్లు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం నకరికల్లు మండలంలో సిపిఐ ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ నకరికల్లు మండలంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని జగనన్న కాలనీలకు 1,80,000 నుండి 5 లక్షల రూపాయలకు పెంచాలని దాల్వ పండించే రైతులకు ఏప్రిల్ నెల వరకు రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు మండలంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని సమస్యలు మొత్తాన్ని తక్షణ పరిష్కారం చేయాలని లేని పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ నాయకులు కేసన్పల్లి నాగేశ్వరావు చిన్న పుల్లయ్య సాంబయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారునిగా నియమితులైన బండి శివ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 12 (ప్రజా పాలన ప్రతినిధి):నరసరావుపేట లోని ప్రకాష్ నగర్ లోని టౌన్ హాల్లో జరిగిన జరిగిన పల్నాడు ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశంలో గౌరవ సలహాదారునిగా బండి శివ ని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తెలియజేశారు,ఈ సందర్భంగా ఆదివారం బండి శివకి పాత్రికేయ మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం తన జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించి ఆయనకి ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా బండి శివ మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎవరికైనా సమస్య వస్తే ఆ సమస్యని ప్రెస్ క్లబ్ దృష్టి కి తీసుకువస్తే పరిష్కరిస్తుంది అని చెప్పారు, జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతామని ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని గుర్తింపు పొందిన ప్రతి జర్నలిస్ట్ కి సమాజంలో విలువలు ఉంటాయి అని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు.కేక్ కట్ చేసి దుశ్శాలువతో పూల దండలుతో ఘనంగా సత్కరించారు.

# ఆధునిక శస్త్ర చికిత్స విధానాల పట్ల అవగాహన అవసరం



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి : గ్రామీణ ప్రాంత ప్రజలతో మమేకమై పనిచేసే బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆధునిక శస్త్ర చికిత్స విధానాలపై అవగాహన కల్పించుకోవాలని ట్రీట్‌మెంట్ రేంజ్ హాస్పటల్ పౌండర్, ఎండి, భారతదేశ తొలి స్టెప్లర్ సర్కమ్ సిషిన్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి కారెడ్డి అన్నారు. స్థానిక శ్రీకన్య గ్రాండ్ సమావేశపు హాలులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీస్‌నర్స్ అసోసియేషన్ సీతానగరం మండలం శాఖ సర్వసభ్య సమావేశం సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ట్రీట్‌మెంట్ రేంజ్ హాస్పటల్‌కు చెందిన శస్త్ర చికిత్స నిపుణులు శ్రీధర్ రెడ్డి కారెడ్డి, సెక్సాలజీ నిపుణులు డాక్టర్ సునీల్ రెడ్డి, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయకుమార్ రెడ్డి పాలవాయిలు అత్యాధునిక శస్త్ర చికిత్సలు, వైద్య విధానాలపై బిఎంపిలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి కెఎస్ఆర్ స్టాప్లర్ పరికరం ద్వారా సర్కమ్ సిషన్(సున్తీ) విధానం గురించి వివరించారు. కెఎస్ఆర్ స్టెప్లర్ సున్తీ టెక్నిక్ అంగం ముందల చర్మాన్ని తొలగించడానికి ఉపయోగిస్తారని, ఈ పద్దతి తక్కువ హానీకరమని, సాంప్రదాయ సున్తీ కంటే తక్కువ సంక్లిష్టతను కలిగి ఉంటుందన్నారు. కెఎస్ఆర్ స్టెప్లర్ ఎటువంటి గాయాన్ని, ఎటువంటి మచ్చలు లేకుండా మాన్పిస్తుందన్నారు. ఇది రక్తస్రావం, ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని వివించారు. కెఎస్ఆర్ స్టెప్లర్ సున్తీ చేయించుకున్న రోగులు ఈ ప్రక్రియ తర్వాత ఎటువంటి నొప్పి లేకుండా సాధారణ పనులకు వెంటనే తిరిగి ఉపక్రమించవచ్చని తెలిపారు. ఫైల్స్, ఫిస్టుల్లా, ఫిషర్స్, పిలోనిడల్ సైనస్, వెరికోస్ వెయిన్స్‌కు అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య విధానాల గురించి తెలియజేశారు. బిఎంపిలు గ్రామీణ ప్రాంతంలోని రోగులకు, పెద్ద పెద్ద హాస్పటల్స్‌కు అనుసంధానంగా వ్యహరిస్తారని, వీరు సరైన అవగాహన కలిగి ఉంటే రోగుల సమస్యలు పరిష్కారానికి సరైన వైద్యులు, ఆసుపత్రులను సూచించడానికి అవకాశం కలుగుతుందన్నారు. అంగస్తభన లోపంపై సెక్సాలజీ నిపుణులు డాక్టర్ సునీల్ రెడ్డి వివరించారు. అంగస్తంభన సమస్య అనేది కేవలం శారీరక సమస్యమాత్రమే కాదని, మానసికమైనది కూడా అన్నారు. సరైన వైద్యుడిని సంప్రదిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చన్నారు. అంగస్తంభన సమస్యకు షాక్‌వేవ్ అనేది శస్త్రచికిత్స లేని ట్రీట్‌మెంట్ ఆప్షన్ ఉందని తెలిపారు. కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఉదయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మోకాళ్ళ నొప్పులకు నీ జాయింట్ రీప్లేస్‌మెంటే ప్రత్యామ్నాయం కాదని, ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా ట్రీట్‌మెంట్ వంటి అత్యాధునిక వైద్య పద్దతలు అందుబాటులో ఉన్నాయన్నారు. బిఎంపి అసోసియేషన్ సీతానగరం అధ్యక్షులు దాసరి నాగమాద్రాజు మాట్లాడుతూ ఇక్కడ ఇంత పెద్ద అవగాహన సదస్సు నిర్వహించిన ట్రీట్‌మెంట్ రేంజ్ హాస్పటల్ యాజమాన్యానికి, తమ శాఖకు అవకాశం కల్పించిన ఎపి స్టేట్ బిఎంపి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లంక సత్యనారాయణలకు ధన్యవాదాలు తెలియజేశారు. లంక సత్యనారాయణ మాట్లాడుతూ ఇంత పెద్ద స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రీట్‌మెంట్ రేంజ్ హాస్పటల్ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ సునీల్ రెడ్డి, డాక్టర్ ఉదయ్‌కుమార్ రెడ్డిలను బిఎంపి అసోసియేషన్ తరపున దుశ్శాలువా, మెమెంటోలతో సత్కరించారు. సదస్సుకు హాజరైన బిఎంపిలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంపి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొమ్మ శ్రీ నివాస్, ఆకాశం గౌరీష్‌బాబు, సీతానగరం శాఖ కార్యదర్శి సుందరపల్లి సుధాకర్, కోశాధికారి పెదపాటి శివ, రాజమండ్రి సిటీ, రూరల్, కడియం, సీతానగరం, కడియం మండలాకు చెందిన బిఎంపిలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల ఆరోగ్యప్రదర్శనకు ముఖ్యమంత్రి జగన్ ఎంతో కృషి చేస్తున్నారు: వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజిని



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా విశేషంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడుదల రజిని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గ పట్టణ పరిధిలో అంబేద్కర్ నగర్ కాలనీ నందు సుమారు రూ.95 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ (యు.పి.హెచ్.సి)సెంటర్ ను మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 24 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గతంలో 8 అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేయగా, కొత్తగా మరో 16 అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం సుమారు 80 లక్షల రూపాయల నిధులను ఖర్చు చేస్తుందని తెలిపారు. చిలకలూరిపేటలో నిర్మించిన నూతన అర్బన్ హెల్త్ సెంటర్ నందు 172 రకాల వ్యాధులకు మందులు, 63 రకాల రక్త పరీక్షలు, ఇ.సి.జి, స్కానింగ్ కోసం అధునాతన (వైద్య) మిషన్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలందరూ, ప్రభుత్వం అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేషనల్ హెల్త్ మిషన్ నోడల్ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా వైద్యానికి శాఖ అధికారిణి డాక్టర్. శోభారాణి, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ గోవిందరావు, చిలకలూరిపేట మున్సిపల్ చైర్ పర్సన్ షేక్. రాఫాని, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 12: స్థానిక కాకినాడ రోడ్ లో గల ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహం స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ నిర్వహించడానికి ఈ సోమవారం నుండి నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పో తుల మోహనరావు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి కాజా, విభిన్న ప్రతిభవంతుల జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, కంటిపూడి రామయ్య, కోదూరి రమేష్, కొండ్రోతు శ్రీను, సందక శంకర్, కొండ్రోతు సుబ్బారావు, కొప్పు తాతారావు, మందుల షాప్ ప్రకాష్ బండారు నాని, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సం



గుడివాడ : స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో కలిసి పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శీను పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలతో నివాళులర్పించి, పార్టీ ఆవిర్భావ దినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గొర్ల శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు వైసీపీ ప్రభుత్వ పాలన స్వర్ణ యుగం లాంటిదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనను ఆదర్శంగా తీసుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలి హనుమంతరావు, ఎంవి నారాయణరెడ్డి, మాదాసు వెంకటలక్ష్మి, షేక్ బాజీ, వెంపటి సైమన్, అల్లం రామ్మోహనరావు, వివిధ అనుబంధం విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో బచ్చుల సంస్మరణ సభ



గుడివాడ : స్థానిక టైలరింగ్ బజార్‌లోని శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం కార్యాలయంలో ఆదివారం జోగా బాలకృష్ణ అధ్యక్షతన శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్, జొన్నలగడ్డ రమేష్‌బాబు, జాజుల తాతారావు, సతీష్, పల్లపోతు రంగారావు, బొమ్మన బోయిన బాలాజీ ,వీర్ల గోపి, నల్లిపోయిన విజయ్ భాస్కర్, గొరిపర్తి దుర్గాప్రసాద్, కొలుసు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 13, మార్చి 2023

## నాయకత్వం లేని భారతీయం


భారతదేశ మనుగడను నాయకత్వ నిర్మాణం ఒక్కటే కాపాడగలదు. భారతీయులకు 'నాయకత్వం' అంటే ఏంటో తెలియకుండా పోయేలా అంతర్జాతీయ శక్తులు చేశాయి. స్వాతంత్ర్యానంతరం, మన ఆలోచనలకు అందనిరీతిలో భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన అంతర్జాతీయ రాజకీయ ఎత్తుగడల వలన అసలైన 'నాయకత్వం' ఏమిటో గుర్తించలేని స్థితి ఏర్పడింది. 'నాయకత్వం' నిర్వచనమే మారిపోయింది. నిజమైన నాయకత్వం వెనక్కుపోయి అంతర్జాతీయ శక్తులకు లాభాలు చేకూర్చిపెట్టే 'దళారీ' నాయకత్వమే ముందుకు వచ్చింది. 1915 నుండి మూడు దశాబ్దాల పాటు అహింసామార్గంలో బ్రిటిష్ వాళ్ళని తరిమికొట్టిన గాంధీ, స్వాతంత్ర్యానంతర అల్లర్లను ఆపడానికి తిరిగి అదే అహింసామార్గం ఆచరిస్తే, గాడ్సే రూపంలో ఉన్న కొత్త అజ్ఞానం, ఉన్మాదం ఆ మహాత్ముడి నాయకత్వాన్ని చంపేశాయి. 1960వ దశాబ్దంలో అమెరికా డాలరును అంతర్జాతీయ కరెన్సీగా చెలామణిలోకి తేవడానికి, అంతర్జాతీయ ద్రవ్య కొనుగోళు ్ళ/అమ్మకాల వ్యవస్థను ఏర్పాటు చేయడానికి అనేక కుట్రలు జరిగిన విషయం తెలిసిందే. భారత్‌లో కూడా అటువంటి కుట్రే అమలుజరిగింది. ఇందిరాగాంధీ ఆర్థిక విధానాల కారణంగా 'భారత్ ఒక మూసుకుపోయిన ఆర్థిక వ్యవస్థ' అన్న ఆరోపణతో అంతర్జాతీయ కంపెనీలు కొన్ని భారత్ నుండి వైదొలిగాయి, 'భారత్‌లో చేసిన వ్యాపారంలో సంపాదించిన లాభాలు భారత్‌లోనే వినియోగించాలి. ఇక్కడ రూపాయిలలో చేసుకున్న లాభాలతో విదేశీ కరెన్సీ కొనుగోలు చేసి లాభాన్ని భారత్ నుండి తమ దేశాలకు తరలించుకుపోరాదు' అన్న ప్రభుత్వ విధానమే ఈ 'మూసుకుపోయిన ఆర్థిక వ్యవస్థ'. అంతర్జాతీయంగా రూపాయి విలువ క్షీణించకుండా ఉండటానికి ఇందిర ఈ నిబంధన తెచ్చారు. కానీ, అప్పటికే వేలకోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్న 'ట్రాన్స్ నేషనల్ ' కంపెనీలు ఇలా తమ లాభాలను భారత్ నుండి బయటకు తీసుకెళ్లే అవకాశం లేకుండా చేయడంతో, 'మూసుకుపోయిన వ్యవస్థ' అన్న వాదనతో ఇందిర నాయకత్వాన్ని కూలగొట్టే ప్రయత్నాలు చేశాయి.ఆ 'ట్రాన్స్ నేషనల్' కంపెనీలే ఆ తరువాత భారత్ మార్కెట్‌ను వదులుకోలేక ఇక్కడి సంస్థలతో మొదట 'సంయుక్త వ్యాపారాలు' ఆరంభించాయి. నేరుగా వ్యాపారాలు చేసుకొని లాభాలు చేజిక్కించుకోవాలంటే, ఇక్కడి ప్రభుత్వ నిబంధనలు మారాలి కనుక, ఆ సంస్థల తరఫున ప్రపంచ బ్యాంక్, ఐఎమ్ఎఫ్‌లు రంగంలోకి దిగి భారత ఆర్థిక వ్యవస్థలోకి అనేక రకాల 'అపసవ్యాలని' చొప్పించడం మొదలుపెట్టాయి. ట్రాన్స్ నేషనల్ కంపెనీల మార్కెట్‌కు అడ్డు అదుపు లేకుండా ఉండాలంటే, వాటి కోసం, వాటి మార్కెట్ కోసం ఇక్కడ పాలసీలు మార్చగలవారు గద్దెనెక్కాలి. ఉత్తేజపూరితమైన, ప్రసంగాల ద్వారా ప్రజలను విస్తృతంగా ప్రభావితం చేసి సంపూర్ణాధికారంతో వారు గద్దెనెక్కాలి. దానికి అనుకూలంగా 'దళారీ' 'నాయకులను ప్రతిష్ఠించే ఎత్తుగడలను భారత్ మీద ప్రయోగించారు. పర్యవసానంగా రాజకీయ పార్టీలు రాజకీయ వ్యాపార సంస్థలుగా మారాయి. వ్యాపార దృష్టిలో చూసినప్పుడు, ఒక వస్తువును లాభాలతో అమ్మాలంటే అది కొనుగోలుదారుడిని ఆకర్షించాలి, ప్రభావితం చేయాలి. అలాంటి సామర్థ్యాలను భారత్‌లో 'నాయకత్వం' లక్షణాలుగా చెలామణిలోకి తెచ్చేరు. ఒక వస్తువుకు మార్కెట్ తయారవ్వాలంటే వినియోగదారుడుకు దాని వినియోగం వ్యసనంలా మారాలి. అప్పటివరకు వినియోగదారుడికి ఉన్న అలవాట్లను, ఆలోచనలను కూడా మార్చాలి. అది 'పరివర్తనం' ద్వారా మాత్రమే సాధ్యం. 'పరివర్తనం' చెందితే మనిషి నిజాన్ని గుర్తించలేడు, గతాన్ని మర్చిపోతాడు. భారత్ మీద ఇదే జరిగింది, జరుగుతోంది. 'నాయకుడు' సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తాడు, సమాజాన్ని అభ్యున్నతిలోకి తెసుకెళ్లడానికి గెలుపు ఓటముల సంబంధం లేకుండా, అధికారం అవసరం లేకుండా పని చేస్తాడు. కానీ, 'బ్రోకర్'కు అధికారం కోసమే పనిచేస్తాడు. నాయకుడు సమాజంలో జ్ఞానం నైపుణ్యం స్వయం సాధన, స్వయం అభివృద్ధిని కాంక్షిస్తాడు. బ్రోకర్‌లు లాభమే ప్రధానమంటారు. ప్రపంచ బ్యాంక్, ఐఎమ్ఎఫ్‌లను ఉపయోగించి మొదటి ప్రపంచ దేశాలు బ్రోకర్‌లను నాయకులను చేయడం ద్వారా డబ్బు ఆధారిత రాజకీయాలకు తెరలేపారు, నిజమైన నాయకత్వం లేకుండా చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న 'ఫారెక్స్ ట్రేడింగ్' విధానం మొదటి ప్రపంచ దేశాలకు అనుకూలంగా ఉండవచ్చు గాని, భారత్ లాంటి దేశాలకు ఉపయోగపడదు. ఈ ద్రవ్య కొనుగోళ్ళు అమ్మకాలలో ప్రతి రోజు 'మూడో ప్రపంచ యుద్ధం' జరుగుతోంది. ఒక దేశం తన ద్రవ్యవిలువను కోల్పోతే ఆ దేశంలో ధరలు పెరిగి అరాచకం, అవినీతి, పేదరికం పేట్రేగిపోతాయి. అభివృద్ధి జరగదు. ఒక ద్రవ్యం బలహీనంగా ఉంటే ఖర్చు పెరుగుతుంది, ఆదాయం పెరగదు. స్వంత వనరుల ధరలు కూడా పెరుగుతాయి. స్థానిక ఉత్పత్తుల ఆవిష్కరణలకు అవకాశాలు తగ్గుతాయి. పరిశోధనలు ఆర్థికంగా భారమవుతాయి. ఆవిష్కరణలు తగ్గి, విదేశాల మీద వస్తూత్పత్తికి ఆధారపడాల్సివస్తుంది. ఇలా మార్కెట్ కోసం యుద్ధాలు మొదలయ్యి శతాబ్దాలయ్యింది. 20వ శతాబ్దం యుద్ధాలన్నీ జ్ఞాన నైపుణ్యాల ఆధిపత్యం, మార్కెట్ ఆధిపత్యం కోసమే. భారత్‌లోని ప్రభుత్వాలకి స్థానిక ఆర్థిక వ్యవస్థలో లాభాలు లేకుండా చేయడంబీ విదేశీ రుణాల మీద ఆధారపడేలా చేయడంబీ ప్రజల్లో జ్ఞాన నైపుణ్యాలు లేకుండా చేయడంబీ బ్యాంకింగ్ వ్యవస్థలో రూపాయి భారంగా పరిణమించేట్టు చేయడంబీ అనుత్పాదక డబ్బును భారీగా పుట్టించడం, దానిని అసమర్థుల చేతికి చేరేలా చేయడంబీ ప్రజాప్రయోజన పనులను మాత్రం అప్పుకు, సంక్షేమాన్ని విదేశీ అప్పులతో లింకు వేయడం ఇత్యాదివి ఇందులో భాగం.స్థానిక వనరులను అర్థం చేసుకుంటూ ఉపయోగించుకుంటూ జ్ఞాననైపుణ్యాలని పెంపొందించుకుంటూ ఉత్పత్తులు తయారు చేసుకోగల నిజమైన విద్య కాకుండా, చదివితే విదేశాల్లోనే పని చేయాలి, అక్కడివే ఉద్యోగాలనే పరిస్థితి ఇప్పుడుంది. ఇదంతా వలసపాలకుల విద్యావిధానం పుణ్యమే. ఈ భూమ్మీద అసమానతలను రూపుమాపడం కుదరని పని. కానీ, ఈ దేశంలో కుల/మత/ప్రాంత/భాష ఇత్యాది అసమానతలను పెంచిపోషిస్తూ, స్థానిక సమాజం ఆ విబేధాల్లో నిమగ్నమై ఉండేలాచేస్తూ, అంతర్జాతీయ శక్తులు తమ ఉత్పత్తులకు సాంకేతికతలకు అడ్డంకులు లేని మార్కెట్ సృష్టించుకుంటున్నాయి.'ద్రవ్య విలువల విధానం' 'ఆర్థిక సూత్రం' కాదు, 'రాజకీయ కుట్ర'. నిజానికి ద్రవ్యాలన్నీ 'సమాన' విలువలు కలిగి ఉండాలి. తయారీదారుకు తయారీ ఖర్చు ఎంతో వినియోగదారుని కొనుగోలు శక్తి కూడా అంతే ముఖ్యం. ఈ రెండు ఎల్లప్పుడు సమానమే. అందుచేత ఈ భూమ్మీద అన్నీ ద్రవ్యాలు సమాన విలువ ఉన్నవే. ఒక ద్రవ్యం విలువ దాని 'అవసరం (డిమాండ్)' బట్టి ఉంటుంది. డాలర్‌కు డిమాండ్ ఎక్కువ. ఈ 'డిమాండ్' ఆ ద్రవ్యం ఉండటం ద్వారా దొరికే వస్తువుల అవసరం మీద ఆధారపడివుంటుంది. డాలర్ లేకపోతే క్రూడ్ ఆయిల్ కొనుగోలు కష్టం. ఒకవేళ ఆ వస్తువు లేకుండానే నేను స్థానిక వనరుల ద్వారా తయారు చేసుకున్న వస్తువులతో జీవనం గడిపితే దానికి ఆ డిమాండ్ ఉండనే ఉండదు. ఇప్పుడు జరుగుతున్నది, ఆ విదేశీ వస్తువు మీద విధిగా ఆధారపడే పరిస్థితులను సృష్టించి, తదనుగుణంగా నా అవసరాలను మళ్లించి, డిమాండ్ సృష్టించి నాకు డాలర్ అవసరాన్ని కలగచేయడం ఒక ఆర్థిక కుట్ర. ఇలా 'డిమాండ్' తయారు చేసి స్థానిక వనరుల ఆధారిత ఆర్థిక వ్యవస్థను అచేతనావస్థలోకి నెట్టి తమ ఉత్పత్తులకు ఎల్లప్పుడూ డిమాండ్ ఉండేట్టు చూసేలా, తదనుగుణంగా ప్రభుత్వ పాలసీలు రూపొందేలా, దళారీలను నాయకులుగా మార్చేందుకు అంతర్జాతీయ శక్తులు పని చేస్తున్నాయి. వాటికి సహకరించిన వాళ్ళకి డబ్బు అందుబాటులోకి వస్తోంది. ఆ డబ్బుతో వారు రాజకీయాలు చేయగలుగుతున్నారు, తిరిగి అధికారంలోకి రాగలుగుతున్నారు.

# విద్యుత్ భారాలు-కేంద్ర ప్రభుత్వ విధానాలు

విద్యుత్ రంగంలో 1990 దశకంలో ప్రారంభించిన సంస్కరణలు అనేక మార్పులు, చేర్పులకు గురౌతూ వస్తున్నాయి. ఆ సంస్కరణలకు ప్రేరేపించినవారు వాటికి మద్దతు ఇస్తున్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు వివిధ రూపాలలో పెరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలు ముఖ్యంగా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నష్టాలపాలవుతున్నాయి. విద్యుత్ రంగంలోకి ప్రైవేటు పెట్టుబడిదారులు పెద్దఎత్తున చొరబడటానికి, క్రమేణా విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు ఈ విధానాలు దారితీస్తున్నాయి. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రధాన కారణం. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థల నిర్వహణలో లోపాలు, లోటుపాట్లు కొంతవరకు కారణమౌతున్నాయి. విద్యుత్ రంగ వ్యవహారాలను నియంత్రించేందుకు ఉద్దేశించిన నియంత్రణ కమిషన్లు, ట్రిబ్యునళ్లు వాటికి ఉన్న పరిమితులు, బలహీనతల రీత్యా ప్రభుత్వాల విధానాల పరిధికి లోబడి నియంత్రణ ప్రక్రియను చేపడుతున్న రీత్యా వినియోగదారుల విశాల ప్రయోజనాలను పరిరక్షించటంలో వాటి పాత్ర అతి పరిమితంగా ఉంది. చాలావరకు వాటి పాత్ర ప్రభుత్వాల నిర్ణయాలకనుగుణంగా తీసుకుంటున్న చర్యల క్రమబద్ధీకరణగా మారింది. రాజ్యంలోని అధికార అంగాలన్నీ పాలక వర్గాల ప్రయోజనాల కోసమే పనిచేస్తాయన్న లెనిన్ ఉద్ఘాటన లోని అనుభవసారం, వాస్తవికత ప్రతినిత్యం విద్యుత్ రంగంతో సహా వివిధ రంగాలలో ప్రస్ఫుటమౌతున్నది. అధికారంలోఉన్న వారికితోడు నయా-ఉదారవాద విధానాలకు, కార్పొరేట్ రంగ ప్రయోజనాలకు మద్దతుదార్లుగా వ్యవహరిస్తున్న మేధావులు, నిపుణులు, పాలకవర్గ మీడియా నిజాయితీ లేకుండా విశాల ప్రజాప్రయోజనాన్ని పట్టించుకోకుండా చేస్తున్న ఏకపక్ష ప్రచారం ప్రజలను మభ్యపెట్టడానికి దారితీస్తున్నది. విద్యుత్ చార్జీలను పెంచక తప్పదని, సామాన్య ప్రజానీకానికి ఇస్తున్న కొద్దిపాటి సబ్సిడీలను వ్యతిరేకిస్తూ అవే సమస్యలకు కారణమన్న రీతిలో ఊదరగొట్టుడు ప్రచారం చేసేవారు అలాంటి పరిస్థితికి దారితీస్తున్న ప్రభుత్వాల విధానాలను, చట్టాలను, నిర్ణయాలను, ఆచరణను ప్రశ్నించరు. వాటికి ప్రజానుకూల ప్రత్యామ్నాయాలను సూచించే ప్రయత్నం చేయరు.

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రాష్ట్రాలపై రుద్దుతున్న విధానాల సారాంశం కాకులను కొట్టి గద్దలకు వేయటమే. ప్రజలపై విపరీత భారాలను మోపుతూ, కార్పొరేట్ సంస్థల పబ్బం గడపటం తమ పబ్బం గడుపుకోవటం పాలకవర్గ నేతలకు నిత్యకృత్యంగా మారింది. ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తిని హరిస్తూ, రాష్ట్రాల హక్కులను, అధికారాలను కబళిస్తూ, మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ విద్యుత్ విధానాలు, చట్టాలు, ఆదేశాల ప్రకారం ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతులనిచ్చి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పిపిఎ) చేసుకొంటున్న తీరు, అధిక పెట్టుబడి వ్యయం మోసాలు, లోపభూయిష్ట నిబంధనలు వినియోగదారులపై నివారించదగిన వేల కోట్ల రూపాయల భారాలను దీర్ఘకాలికంగా మోపటానికి దారితీస్తాయి. దేశంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను ఈ చేదు అనుభవాల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా ఈ నష్టదాయక విధానాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియంత్రణ కమిషన్ల రెగ్యులేషన్లు, ఉత్తర్వులు కూడా అనేక సందర్భాలలో అందుకు వీలు కల్పించేవిగా ఉన్నాయి. పార్టీలు వేరైనా, కొనసాగుతున్న ఈ ధోరణి పాలక వర్గాల వర్గస్వభావం కొంత హెచ్చుతగ్గులతో ఒకటేనని నిర్ధారిస్తున్నది. ఆ పార్టీలు పరస్పరం తీవ్ర విమర్శలు, నిందారోపణలు చేసుకుంటున్నా, ప్రజానుకూల ప్రత్యామ్నాయాలు సూచించవు.డిస్కంలు వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అయ్యే మొత్తం ఖర్చులో దాదాపు 75 నుంచి 80 శాతం వరకు విద్యుత్ కొనుగోలు వ్యయమే. ఈ వ్యయం పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రధానంగా కారణమౌ తున్నాయి. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధనాలకయ్యే వ్యయం గణనీయంగా ఉంటుంది. ఈ వ్యయం పెరుగుదలని బట్టి అస్థిర చార్జీలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి. బొగ్గు, సహజ వాయువు వంటి ఇంధనాల ధరలను వాటి ఉత్పత్తి వ్యయం, న్యాయమైన లాభం ఆధారంగా నిర్ణయించాలి. కానీ, కేంద్ర నిర్హేతుక విధానాల వల్ల వాటి ధరలు చాలా అధికంగా ఉంటున్నాయి. ఈ ఇంధనాలను ఉత్పత్తి చేసి, విక్రయిస్తున్న సంస్థలకు వస్తున్న అధిక లాభాలు,




ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్రానికి చెల్లిస్తున్న డివిడెండ్ల భారీ మొత్తాలు దీనిని నిర్ధారిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పిన నాలుగు గ్యాస్ ఆధారిత ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్టులకు రిలయన్స్ సంస్థ కెజి బేసిన్ నుండి సహజ వాయువు సరఫరా నిలిపివేసింది. దీనితో అవి 2013 మార్చి నుంచి మూతబడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా డిస్కంలు ఈ ప్రాజెక్టులకు స్థిర చార్జీలను చెల్లించాలన్న వివాదాలు అనేక సంవత్సరాలుగా కొనసాగుతూ చివరకు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులలో ఉభయ తెలుగు రాష్ట్రాల డిస్కంలకు పిపిఎల ప్రకారం వాటాలున్నాయి. రిలయన్స్ సంస్థ కేజి బేసిన్‌లో సహజవాయువు ఉత్పత్తిని ప్రారంభించినా, కేంద్రం చేసిన కేటాయింపుల మేరకు ఈ ప్రాజెక్టులకు దానిని సరఫరా చేయాలని రిలయన్స్‌ను ఆదేశించకుండా స్వేచ్ఛా మార్కెట్‌లో వేలం ద్వారా విక్రయించుకునేందుకు మోడీ ప్రభుత్వం రిలయన్స్ సంస్థకు వీలు కల్పించింది. అనగా చట్టబద్ధమైన నల్లబజారు వ్యాపారానికి, విపరీత లాభార్జనకు వీలు కల్పించింది. ఆ పద్ధతిలో సహజ వాయువును కొని విద్యుత్ ఉత్పత్తి చేస్తే, విద్యుత్ కొనుగోలుకు విపరీతమైన ధరలను చెల్లించాల్సి వస్తుంది. జివికె నుంచి ఆంధ్రప్రదేశ్ డిస్కంలు కొనుగోలు చేసిన గ్యాస్ ఆధారిత విద్యుత్ యూనిట్ పరిస్థితి కూడా గ్యాస్ ధర విపరీతంగా పెరగడంతో ఉత్పత్తి చేయలేక అలాగే ఉంది. కెజి బేసిన్‌లో ప్రభుత్వ రంగ సంస్థ ఒఎన్‌జిసి గ్యాస్ ఉత్పత్తి పెంచడానికి కేంద్రం అనుమతించడంలేదు. మరోవైపున ఒఎన్‌జిసి బావుల నుండి రిలయన్స్ దాదాపు రూ.30,000 కోట్ల విలువైన గ్యాస్‌ను అక్రమంగా తీసుకున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ (డిజిహెచ్) నిర్ధారించింది.

బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ వ్యయం విపరీతంగా పెరగడానికి కేంద్రం విధిస్తున్న రకరకాల పన్నులు మరో కారణం. బొగ్గు మూలధరపై రాయల్టీ 14 శాతం, జిఎస్‌టి 5 శాతం, గ్రీన్ ఎనర్జీ సెస్ టన్నుకు రూ.400, జాతీయ మైనింగ్ ఎక్స్‌ప్లొరేషన్ పన్ను, జిల్లా మినరల్ ఫౌండేషన్ చార్జి, పర్యావరణ్, వికాస్ ఉప్కార్ లెవీ...ఇలా ఎన్నో. డివిడెండ్లు, పన్నులు, సుంకాల రూపంలో కేంద్రం విపరీతంగా ఆదాయం పొందుతున్నా వినియోగదారులకు విద్యుత్ చార్జీల భారాలను తగ్గించడానికి ఎటువంటి సబ్సిడీని ఇవ్వటంలేదు.ఆశ్రిత పెట్టుబడిదారుల, ప్రైవేటు వ్యాపారుల పబ్బం గడిపేందుకు కేంద్రం అనుసరిస్తున్న విధానాలు, విద్యుత్ వినియోగదారులపై అన్యాయంగా విపరీత భారాలను మోపుతున్నాయి. దేశంలో బొగ్గు గనుల సంస్థలకు సమృద్ధిగా నిధులు, యంత్రాలు, కార్మికశక్తి, బొగ్గు నిక్షేపాలు ఉన్నప్పటికి, దేశంలో బొగ్గుకు కృత్రిమంగా కొరత సృష్టిస్తున్నారు. దీనితో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు కేంద్రం చేసిన కేటాయింపుల మేరకు బొగ్గు సరఫరా జరగక విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయి, విద్యుత్ కొరత ఏర్పడుతున్నది. విద్యుత్ ఉత్పత్తికి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ప్రైవేటు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులపై ఒత్తిడి తెస్తూ ఆదేశాలను జారీచేస్తున్నది. ఇక్కడ అదానీ, టాటాల వంటి గుత్తపెట్టుబడిదారీ సంస్థల థర్మల్ ప్రాజెక్టులకు ఈ ఆదేశాలను వర్తింపజేయటం లేదు. మోడీ ప్రభుత్వం కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఆస్ట్రేలియాలోని అదానీ బొగ్గు గనుల నుంచి స్వదేశీ బొగ్గు ధరల కన్నా అనేక రెట్లు అధిక ధరలకు దిగుమతి చేయించి థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అంటగట్టింది. దీనితో, విదేశీ బొగ్గుతో ఉత్పత్తి చేస్తే ప్రాజెక్టుల విద్యుత్ వ్యయం విపరీతంగా పెరిగింది. మరోపక్క, విద్యుత్ కొరతతో డిస్కంలు డిమాండ్ తీర్చేందుకు విద్యుత్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా చాలా అధిక ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. ఆ విధంగా ఒకపక్క ఆశ్రిత పెట్టుబడిదారుల, ప్రైవేట్ విద్యుత్ వ్యాపారుల పబ్బం గడుపుతూ, మరోపక్క వినియోగదారులపై విపరీత భారాలు మోపడానికి మోడీ ప్రభుత్వ విధానాలు దారితీస్తున్నాయి. ఉదాహరణకు 2021-22లో బొగ్గు కొరత వల్ల, ఆంధ్రప్రదేశ్ డిస్కంలకు విద్యుత్ సరఫరా చేసే ఎపిజెన్‌కో, కేంద్ర, ఎపిపిడిసిఎల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టల ఉత్పత్తి 10142.60 మిలియన్ యూనిట్ల మేరకు తగ్గిపోయింది. ఈ కారణాల వల్ల ఎపిఈఆర్‌సి అనుమతించిన 1316.80 ఎంయులకు మించి, డిస్కంలు 11773 ఎంయులను విద్యుత్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా అదనపు కొనుగోలు చేసి డిమాండ్ తీర్చాయి. ఇందుకు యూనిట్‌కు రూ.3.21 నుంచి రూ.9.42 వరకు డిస్కంలు చెల్లించాయి. మొత్తం రూ.6255.97 కోట్లు చెల్లించాయి. దీనివల్ల ఎపిఈఆర్‌సి అనుమతించిన దానికన్నా, 2021-22లో విద్యుత్ కొనుగోలు వ్యయం రూ. 3083 కోట్ల మేరకు పెరిగింది. 2021-22 సంవత్సరానికి ఇంధన విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) కింద మూడు డిస్కంల వినియోగదారుల నుంచి అదనంగా రూ.3082.99 కోట్ల మేరకు వసూలు చేసుకునేందుకు అనుమతిస్తూ ఎపిఈఆర్‌సి ఈ నెల మొదటి తేదీన ఉత్తర్వు ఇచ్చింది.పోటీ ఉంటుందని, విద్యుత్ చార్జీలు తగ్గుతాయని సంస్కరణల మద్దతుదారులు చేసిన వాదనలు డొల్ల అని కూడా రుజువయ్యింది. విద్యుత్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా వివిధ విద్యుత్ వ్యాపారులు పోటీపడి తక్కువ ధరకు విద్యుత్‌ను విక్రయించే పరిస్థితి లేకుండా పోయింది. విద్యుత్ వ్యాపారులంతా రింగ్‌గా ఏర్పడి కొనుగోలు దారులైన డిస్కంలు ఎంత ఎక్కువ రేటు ఇవ్వడానికి అంగీకరిస్తే వాటికి విద్యుత్ సరాఫరా చేసే విధానం అమలు జరుగుతున్నది. ఆ విధంగా విద్యుత్ ఎక్స్ఛేంజ్‌లు చట్టబద్ధ నల్లబజారు వ్యాపారానికి అడ్డాలుగా మారడానికి, కొరత పరిస్థితుల సాకుతో ధరలను విపరీతంగా పెంచడానికి మోడీ ప్రభుత్వం వీలు కల్పిస్తుంది. మార్కెట్లో ఆ విధంగా యూనిట్ విద్యుత్ ధర రూ.20కి మించి పెరిగాక, కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) యూనిట్‌కు రూ.12కు మించరాదన్న పరిమితి విధిస్తూ ఉత్తర్వు జారీ చేసింది. భారీగా ఎక్స్ఛేంజ్‌ల ద్వారా అధిక ధరలకు విద్యుత్ విక్రయాలు దీర్ఘకాలం పాటు జరిగాక జారీ చేసిన ఈ పరిమితి కూడా చాలా అధికమైనదే.ఆరు శాతం వరకు విదేశీ బొగ్గును స్వదేశీ బొగ్గుతో కలిపి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ గత జనవరిలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. దీనికితోడు, వాటి అవసరాలలో 10 నుంచి 15 శాతం వరకు స్వదేశీ బొగ్గును రైలు-రోడ్డు-రైలు పద్ధతిలో రవాణా చేసుకోవాలని కూడా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలను, ఎన్‌టిపిసిని ఆదేశించింది. దీనివల్ల బొగ్గు రవాణా ఖర్చులు, రైల్వే యార్డులు, షిప్‌యార్డులలో బొగ్గును దించటం, మళ్లీ ఎక్కించటం, తదితర అనవసర ఖర్చులు తడిచి మోపెడవుతున్నాయి. థర్మల్ విద్యుత్ చార్జీలు పెరుగుతాయి. ఆయా విద్యుత్ ఉత్పత్తి సంస్థలు వాటి ప్రాజెక్టులకు కేటాయించబడిన బొగ్గును సాధ్యమైన మేరకు త్వరితంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేసుకునే మార్గాలను ఎంచుకోకుండా మోడీ ప్రభుత్వం ఈ తుగ్లక్ మార్గాన్ని ఎందుకు నిర్దేశించినట్లు? అదానీ హస్తగతమైన ఓడరేవులకు వ్యాపారం కోసం మోడీ ప్రభుత్వం ఈ తుగ్లక్ నిర్ణయం తీసుకుంది. తమ ఆదేశాన్ని పట్టించుకోకపోతే అవసరమైన రేల్వే వ్యాగన్లను బొగ్గు రవాణాకు కేటాయించబోమని కూడా కేంద్రం బెదిరించింది.

డిస్కంలు వినియోగదారులకు సరఫరా చేసే విద్యుత్‌లో కనీసం ఎంతశాతం మేరకు పునరుత్పత్తి అయ్యే విద్యుత్‌ను (సౌర, పవన ఇతర సంప్రదాయేతర విద్యుత్) కొనుగోలు చేసితీరాలో కేంద్రం నిర్దేశిస్తున్నది. విద్యుత్ నియంత్రణ కమిషన్‌లు ఇందుకు రెన్యువబుల్ పవర్ పర్చేజ్ ఆబ్లిగేషన్ (ఆర్‌పిపిఒ) ఉత్తర్వులను జారీ చేస్తున్నాయి. అధికంగా ఉన్న ఆ కనీస శాతానికి మించి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్‌ఇ కొనుగోలుకు డిస్కంలతో దీర్ఘకాలిక పిపిఎలు చేయిస్తున్నాయి. వీటికి కమిషన్లు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేస్తున్నాయి. ఎన్‌టిపిసికి చెందిన వ్యాపార విభాగం ఎన్‌వివిఎల్, సెకీ వంటి సంస్థల ద్వారా ఆశ్రిత పెట్టుబడిదారుల సౌరవిద్యుత్ ప్రాజెక్టుల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయించి రాష్ట్రాల డిస్కంలకు కేంద్రం అమ్మిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఆ విద్యుత్ కొనుగోలుకు దీర్ఘకాలిక పిపిఎలు చేయించి, కమిషన్ల ఆమోదం పొందుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుమ్మక్కుతో ఇలా అవసరానికి మించి విచక్షణారహితంగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేయిస్తున్నందున వినియోగదారులపై భారాలు పడుతున్నాయి. ఆర్‌ఇని తప్పని సరిగా కొనుగోలు చేసితీరాలన్న నిబంధన వల్ల, అది అవసరం లేకపోయినా కొనితీరేందుకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గించాలని ఆదేశించి ఆ ప్రాజెక్టులకు ఆ మేరకు స్థిర చార్జీలను డిస్కంలు చెల్లించాల్సి వస్తుంది. ఆ విధంగా అవసరంలేని ఆర్‌ఇ కొనుగోలుకు అధిక చార్జీలు చెల్లిస్తూ, మరోపక్క థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు ఉత్పత్తి తగ్గించినందుకు స్థిర చార్జీల చెల్లింపు రూపంలో వినియోగదారులపై రెండు విధాలుగా భారాలు మోపుతున్నాయి. ఆర్‌ఇ పీక్ డిమాండ్‌ను తీర్చలేదు గనుక, ఒక పక్క భారీగా మిగులు విద్యుత్ ఉన్నా డిస్కంలు ఎక్స్ఛేంజ్‌ల ద్వారా అధిక ధరలకు అదనంగా విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తున్నది. ఆర్‌ఇ కొనుగోలువల్ల తమకు ఏడాదికి రూ.5000 కోట్లకుపైగా నష్టం వాటిల్లుతున్నదని ఆర్‌ఇ కొనుగోలు కోసమే తగ్గిస్తున్న ఉత్పత్తిలో 90 నుంచి 95 శాతం మేరకు థర్మల్ విద్యుత్ ఉంటున్నదని ఎ.పి డిస్కంలు పలుమార్లు ఎపిఇఆర్‌సికి నివేదించాయి. 2023-24 సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన విద్యుత్ అవసరంలో ఆర్‌ఇ లభ్యత 15349.94 ఎంయు 19 శాతం అవుతుంది. అదే సంవత్సరానికి 12,469 ఎంయు మిగులు విద్యుత్ లభ్యతను చూపుతూ ఇంత ఆర్‌ఇని అనవసరంగా కొనటం వల్ల వినియోగదారులపై నివారించదగిన భారాలు పైన వివరించిన విధంగా పడుతూనే ఉంటాయి. ఇలాంటి భారాలన్నీ విద్యుత్ చార్జీల పెంపు, ఎఫ్‌పిపిసిఎ చార్జీల రూపంలో పడుతున్నాయి. వచ్చే మూడేళ్లలో ప్రతి ఏటా సెప్టెంబరు మాసం నుంచి మొత్తం 17,00 ఎంయు సౌరవిద్యుత్తును రాజస్థాన్ లోని అదానీ ప్రాజెక్టుల నుంచి సెకీ ద్వారా కొనుగోలు చేసే ఒప్పందాలు అమలులోకి వస్తే ఆర్‌ఇ లభ్యత అవసరానికి మించి విపరీతంగా పెరిగి వినియోగదారులపై ఇంకా భారాలు పెరుగుతాయి.

## సంజీవయ్య నగర్‌లో మంచినీటి ప్రయత్నాలు



గోకవరం ప్రజాపాలన మార్చి 12:గోకవరం మండలం తంటికొండ గ్రామంలో సంజీవయ్య నగర్ లో మంచినీటి కొడతా ఉండడంతో జలజీవన మిషన్ పథకం ద్వారా బోర్ కొట్టేందుకు ఆదివారం గ్రామ సర్పంచ్ బదిరెడ్డి అప్పన్న దొర,వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు ఆధ్వర్యంలో బోర్ వెల్ కి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలం వస్తే గ్రామంలో మంచినీటి కొరత ఎక్కువగా ఉంటుందని,ఈ విషయాన్ని జడ్పీటీసీ దాసరి శ్రీరంగా రమేష్ .ఎంపీపీ సుంకర శ్రీవల్లీ వీరబాబు దృష్టికి తీసుకువెళ్లగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు బోర్ కొట్టించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ కార్మికుల నాయకుడు జాలెం రాము,పాఠశాల పీఎంసీ చైర్మన్ పిల్లల చిట్టిబాబు,వార్డ్ మెంబర్ వెలిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని ప్రైవేట్ కాలేజీలు అనడం బాధాకరం: సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన్ వెంకట్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 12 (ప్రజా పాలన ప్రతినిధి.): ఫీజు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని ప్రైవేట్ కాలేజీలు డిమాండ్ చేయటం బాధాకరమని సిబిఐ పట్టణ కార్యదర్శి వైదన్ వెంకట్ విమర్శించారు. ఆదివారం సిపిఐ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో. సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ 15వ తారీకు జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రైవేట్ కాలేజీలు ఫీజు కడితేనే హాల్ టికెట్ అంటూ విద్యార్థుల్ని ఇబ్బందులు గురి చేస్తా ప్రవేట్ కాలేజీలో యాజమాన్యం ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు వెబ్సైట్లో హాల్ టికెట్లు ఇప్పటికే అందుబాటులో ఉంచారు అయితే వాటిని డౌన్లోడ్ విద్యార్థులు అంటున్నారు కాలేజీ కోడ్ పాస్ వర్డను ఫీజు కడితేనే కానీ కాలేజీ యాజమాన్యం చెప్పే పరిస్థితి లేదు అని లేకుంటే నేరుగా విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవచ్చు కానీ పబ్లిక్ డొమెటో విద్యార్థులు హాల్ టికెట్లు అధికారులు పెట్టకపోవడంతో ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని కాలేజీ యజమాని వేధిస్తున్నార అని అన్నారు. విద్యార్థులు ఏమాత్రం ఫీజు బకాయిలు ఉంటే హాల్ టికెట్ ఇచ్చేది లేదంటూ తల్లిదండ్రుపై ఒత్తిడిలో దీంతో పరీక్షా సమయంలో చదువుకోవాల్సిన విద్యార్థులు హాల్ టికెట్ కోసం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కొన్ని కాలేజీలు అయితే హాల్ టికెట్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తా ఉన్నాయి ఇంటర్ బోర్డు అధికారులు మాత్రం చూసినట్టు వ్యవహరిస్తా ఉన్నారు తక్షణమే హాల్ టికెట్ ఇచ్చి పిల్లల్ని ఎగ్జామ్స్ రావాల్సిందిగా సిపిఐ గా విజ్ఞప్తి చేస్తుందని అన్నారు.

## పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ విలేజ్ వార్డు సెక్రటేరియట్ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు




పల్నాడు జిల్లా. నర్సరావుపేట. మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ విలేజ్ వార్డు సెక్రటేరియట్ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు అయింది. విజయవాడలోని అంబేద్కర్ భవన్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మహిళా పోలీసులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులైన మహాలక్ష్మి మరియు జనరల్ సెక్రటరీ మధులత నూతన పల్నాడు జిల్లా ఏపీ విలేజ్ వార్డ్ సెక్రటేరియట్ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ను అధికారికంగా ప్రకటించారు. పల్నాడు జిల్లా అధ్యక్షురాలిగా డి. నళిని ,జనరల్ సెక్రటరీగా – యు. ఉమాదేవి ,అడిషనల్ జనరల్ సెక్రటరీగా– ఎస్. బాలశ్రీ , కోశాధికారిగా – సత్యవేని, నగీన ,వైస్ ప్రెసిడెంట్ గా,ఐ– శ్రీలక్ష్మి ,వర్కింగ్ ప్రెసిడెంట్స్ గా ౨ సరళ దేవి , అజీజ్ .జాయింట్ సెక్రటరీ లు గా – తిరుమల లక్ష్మి, సుష్మ,సరద, టి. లక్ష్మి .ఆర్గనైజింగ్ సెక్రటరీ గా౨ సుష్మ, నాగాంజలి,కార్య వర్గ సభ్యులు గా –ఆనందకుమారి, బ్యూలా ,సరితా దేవి ,రాణి ,దుర్గ భవాని, త్రివేధ ,సామ్రాజ్యం, శిరీష ,సునీషా బేగం లోకేశ్వరి ,శిరీష ఏ. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ యొక్క క్యాలెండర్ను కూడా ఆవిష్కరించారు వీరంతా మహిళా పోలీసుల యొక్క సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చినారు.

## నేటి స్పందన కార్యక్రమం రద్దు



నరసాపురం, మార్చి12 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడవ తేదీ సోమవారం నిర్వహించవలసిన నరసాపురం రెవిన్యూ డివిజన్ స్పందన కార్యక్రమం రద్దు చేయబడినదని సబ్ కలెక్టరు ఎం. సూర్యతేజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం డివిజన్ అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలల్లోను సోమవారం నిర్వహించవలసిన స్పందన కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజలే సైన్యంగా, సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న పార్టీ

## నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 12 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రజలే సంక్షేమంగా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 60 అడుగుల రోడ్ లోని పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. ప్రజా దర్బారులో పుష్కర కాలం పూర్తి చేసుకొని, 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు "వైఎన్ఆర్ కాంగ్రెన్ పార్టీ" వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావమై నేటికి పన్నెండేళ్ళు పూర్తి చేసుకుని, 13వ ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా 60 అడుగుల రోడ్ లోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ కు పండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులందరికీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 12 ఏళ్లుగా పార్టీని సీఎం జగన్ ఆదర్శవంతంగా నడుపుతున్నారు నిరంతరం ప్రజల్లో ఉన్న నాయకుడు సీఎం వైయస్ జగన్.అవినీతి లేకుండా ప్రజలకు పారదర్శక పాలన అందిస్తున్నార ని అన్నారు.విద్య, వైద్య రంగాల్లో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా సంస్కరణలు,దేశ చరిత్రలోనే ఎవరూ చేయని రీతిలో ఉద్యోగాల భర్తీ చేశారు.సచివాలయ వ్యవస్థతో వరిపాలన స్వరూపాన్ని మార్చేశారు.అధికారం అంటే బాధ్యతగా భావించి సీఎం జగన్ పాలన మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50% రిజర్వేషన్లు.ప్రజలకు జవాబుదారీగా సీఎం జగన్ ప్రభుత్వం నడుస్తోంది.ప్రజా స్వామ్యంలో వైయస్ఆర్‌సీపీ రోల్ మోడల్ గా ఉందని అన్నారు.ఎంత మంది కుట్రలు చేసినా పార్టీని ఏమీ చేయలేరు వైయస్ఆర్‌సీపీకి ఎప్పటికీ ఓటమి ఉండదు.ఎంతో మంది కార్యకర్తల చెమట, రక్తంతో దేశంలో ఒక ప్రభంజనంగా మారి ప్రజలలో నుండి పుట్టిన పార్టీ, ఎమ్మెల్యే,ఎంపీ పదవి అంటేనే కలలో కూడా ఊహించని చాలా మందిని నాయకులుగా తయారు చేసిన ప్రజల పార్టీ,బడుగు,బలహీన వర్గాల పార్టీ,పేద ప్రజలకి అండగా నిలిచిన పార్టీ..బిలిబివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల ఎంపిపి,జెడ్పిటిసి ,రొంపిచర్ల మండల ఎంపిపి, జెడ్పిటిసి, నాయకులు, చైర్మన్లు,కార్పొరేషన్ డైరెక్టర్లు,వార్డ్ ఇంచార్జీలు,పార్టీ పెద్దలు, నాయకులు,కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలలో వైసిపి ఆవిర్భావం సువర్ణాధ్యాయం



చీరాల, మార్చి 12, ప్రజాపాలన : భారత దేశ రాజకీయాలలో, అత్యధిక అసెంబ్లీ సీట్లు సాధించి, సువర్ణ అధ్యాయాన్ని సృష్టించిన ఘనత, సంక్షేమపథకాల అమలులో, ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలిచిన ఘనత సైతం, కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుం దని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గం ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా,చీరాల మండలం రామకృష్ణా పురంలోని, శాసనసభ్యు లు వారి కార్యాలయంలో, ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించి, ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వైసిపి పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకల భారీకేక్‌ను, వైసీపీనేతలతో కలిసి కట్ చేసి, అందరికీ పంచిపెట్టి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భం గా వైసీపీఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో, గడచిన 12 ఏళ్ళలో ఎన్నో సవాళ్ళను అధిగమించి, సంపూర్ణ ప్రజాబలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక, దాదాపు ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయడమే కాకుండా,చెప్పని హామీలతోపాటు, అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శం గా ముఖ్యమంత్రి జగన్ నిలిచారన్నారు. ప్రజారంజకంగా పరిపాలన చేసి, పార్టీ యొక్క దిన దినాభివృద్ధి గురించి, పార్టీని ఇంత స్థాయికి తీసుకు రావడానికి, జగన్ రెడ్డి పడిన కష్టాన్ని, చేసిన కృషిని వివరిస్తూ, ముఖ్య మంత్రి జగన్, జాతీయ స్థాయి లో వైఎస్సార్ సిపి గుర్తింపు పొందేలా, అహర్నిశలు శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకమని,వైకాపా చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ ప్రశంసించారు.

కార్యక్రమంలో, వైసిపి ఇంచార్జి వెంకటేష్‌తో పాటు,మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ శిఖాకొల్లి రామసుబ్బులు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు,కో–ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, చీరాల మండలం వైఎన్ఆర్సిపి నాయకులు,వేటపాలెం మండ లం వైఎస్ఆర్సిపి నాయకులు, చీరాల నియోజక వర్గ ముఖ్య వైఎస్ఆర్సిపి నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవాదృక్పథంతో పీపుల్స్ ట్రామా హాస్పిటల్ వైద్యసేవలు అభినందనీయం



చీరాల, మార్చి 12, ప్రజాపాలన : సామాజిక సేవా దృక్పథంతో, అత్యాధునిక పరికరాలతో, ఆధునిక వైద్యాన్ని, అతి తక్కువ ఫీజులతో, పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు, లాభాపేక్ష లేకుండా, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, చీరాల లో పీపుల్స్ ట్రామా అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించటం అభినందనీయమ ని,ఏ.పి.దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు.ఎన్.జి.ఎస్. స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ నాగండ్ల శివ రామకృష్ణ, కార్యదర్శి వై.సుమన్‌రాజు ల పర్యవేక్షణలో, చీరాల పీపుల్స్ ట్రామా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తెనాలి కిమ్స్ సూపర్ మల్టీస్పెషాలిటీ( అనీల్) హాస్పిటల్, ఎన్‌జిఎస్ సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో, చీరాల పీపుల్స్ ట్రామా అండ్ మల్టీస్పెషాలి టీ హాస్పిటల్ సహాయ సహకారాలతో, నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని రిటైర్డ్ ఏసీపీ కట్టా రాజ్‌వినయ్‌కుమార్ ప్రారంభించారు.అనంతరం దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, రిటైర్డ్ ఏసిపి కట్టా రాజ్ వినయ్ కుమార్, బట్ట మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన రావు తదితరులు మాట్లాడుతూ, వ్యాపార దృక్పథం తో కాకుండా, సామాజిక సేవాభావంతో, చీరాల పీపుల్స్ ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తెనాలి కిమ్స్ సూపర్ మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ల వైద్య బృందం, ఉచిత వైద్య సేవలు అందించటం ప్రశంసనీయ మన్నారు.ఈ సందర్భంగా పీపుల్స్ ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రతినిధి డాక్టర్ ఎన్.కె.నాగూర్‌బాబు మాట్లాడుతూ, విజయవాడ, హైదరాబాదు, గుంటూరు వంటి దూరప్రాంతాలు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్నివిభాగాలలో అత్యంత నిష్ణాతు లైన వైద్యులచే, వైద్య సేవలు అంది స్తున్నామని, గోల్డ్ మెడలిస్ట్ అయిన న్యూరోసర్జన్ డాక్టర్.బి. చంద్రశేఖర్ వంటి ప్రముఖులైన వైద్యనిపుణులు సైతం, తమ హాస్పిటల్‌లో వైద్య సేవలు అందించేందుకు అందు బాటులో ఉన్నారని, ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఎస్‌కె నాగూర్‌బాబు తో పాటు, జనరల్ ఫిజిషి యన్ డాక్టర్ సాంబశివరావు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ తదితర వైద్యుల బృందం, ఉచిత వైద్య సేవలు అందిం చారు. సుమారు 300 మందికి పైగా బిపి, షుగర్, కంటి, కీళ్ళు, కాళ్ళ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మహా సముద్రం శ్రీజిత్ స్వరూప్ పుట్టిన రోజు సందర్భంగా, కట్టా నాగేశ్వరి భాస్కర్, కట్టా వినయ్ కుమార్ ల సహకారంతో, వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రాజకీయాల్లో విశ్వసనీయత పెంచిన జగన్: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) :రాజకీయాల్లో విశ్వసనీయతను, నమ్మకాన్ని పెంచింది నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే నేడు ఆయన కుమారుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైసిపి ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయి 13 వ సంవత్సరంలో అడుగుపెట్టి నేపథ్యంలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున నిర్వహించారు ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం రాష్ట్రంలో వేలాదిమంది ఆయన మరణం తట్టుకోలేక చనిపోయిన నేపథ్యంలో వారి కుటుంబాలను పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రను చేపట్టిన నేపథ్యంలో ఆయన పట్ల ప్రజలు చూపించిన అభిమానాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తట్టుకోలేక ఓదార్పు యాత్రను నిలిపివేయాలని చూసిందని కానీ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఆ కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పే క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనపై లేనిపోని కేసులను బనాయించి జైలుకు కూడా పంపిందని అన్నారు. ప్రజల కష్టాలను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా ఆనాడు చంద్రబాబు ప్రజా వ్యతిరేకత పాలనపై అనేక పోరాటాలు, ఆందోళనలు చేశారని 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఎవరు ఊహించని విధంగా 151 సీట్లను వైయస్ఆర్ సీపీకి కట్టబెట్టారని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో నవరత్న పథకాలను అమలు చేస్తూ, మరో ప్రక్క ఎన్నికలలో ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు చేస్తున్న కృషి ఎనలేనిదని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు కచ్చితంగా దక్కుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి శాయశక్తులా చేస్తున్నానని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా భీమవరం నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతానని ఆయన పేర్కొన్నారు. పార్టీ శ్రేణులకు తాను ఎప్పుడూ కూడా పూర్తిగా అండగా ఉన్నానని, ఉంటానని అన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న తెదేపా నేతలు





మొగల్తూరు, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) :మొగల్తూరు గ్రామంలోని కోట రోడ్డులో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి వార్షికోత్సవ మహోత్సవాల సందర్భంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, పార్టీ మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు తదితరులు శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు పాల్గొన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కొవ్వలి రామ్మోహన్ నాయుడు తనవంతు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్ నాయుడుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## అబద్ధాలు అసత్యాలు అవాస్తవాలతో ప్రజలను మభ్య పెట్టలేరు..



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 12 (ప్రజా పాలన ప్రతినిధి): అరవింద్ బాబుకు నేను విసిరిన సవాల్ ను కూడా అర్థం చేసుకో లేని స్థితి లో ఉన్నాడు అని అతను విసిరిన సవాల్ కూడా అతనికి తెలియక పోవటం విడ్డూరంగా ఉంది అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాల కోటి రెడ్డి హత్యలో తన ప్రమేయం ఉంది అని సాక్ష్యాలు ఉంటె రుజువు చేయాలని ఆయన అన్నారు.కరోనా సమయంలో తన పార్టీ కార్యకర్తలు, తన అనుచరులు ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారు అని ఆయన అన్నారు. కరోనా సమయంలో రెమిడీ ఇంజక్షన్ కూడా తాము అమ్ముకున్నాము అని నీచమైన అసత్య ఆరోపణలు చేయటం అరవింద్ బాబుకు అలవాటుగా మారిందన్నారు.కోవిడ్ సమయంలో తాను అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే ఇప్పుడే రాజీనామా చేస్తా అని గోపిరెడ్డి అన్నారు.కేంద్రం నుండి 20కోట్ల రూపాయల నిధులు రెండు సార్లు మంజూరు అయ్యాయి అని దాదాపు 40కోట్ల రూపాయల నిధులు అవినీతి జరిగింది అని అదేవిధంగా మునిసిపాలిటీ నిధుల్లో కూడా అవినీతి జరిగింది అని అసత్య ఆరోపణలు చేయటం వెనుక అతని దురుద్దేశ్యం ఏంటో అర్థం కావటం లేదు అని ఆయన అన్నారు. అరవింద్ బాబు అనుచరులు కొందరు ఆయన పిచ్చి మాటలతో ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు.రాజకీయం వేరు వ్యాపారాలు వేరు అని గోపిరెడ్డి అన్నారు. 26 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్నాం అని అరవింద్ బాబు ఆరోపిస్తున్నారు, నేను ఒక్క ఎకరం అయినా ప్రభుత్వ భూమిని కబ్జా చేశాను అని నిరూపణ చేయగలరా అని గోపిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా అరవింద బాబు పిచ్చి మాటలు మానుకొని మాట్లాడే విధానం నేర్చుకోవాలని అన్నారు.


## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





కారంపూడి...మార్చ్12...ప్రజాపాలన... ప్రతినిధి :పేదప్రజల సంక్షేమం కోసం ఆవిర్భావించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, సీనియర్ వైసీపీ నాయకులు షేక్. అక్బర్ జానీ భాషా అన్నారు. ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో వారు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రశాంగించారు. ముందుగా దివంగత నేత స్వర్గీయ వైఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం వినుకొండ రోడ్డు నందు వైసీపీ బీసీ నాయకులు కోమెర. పిచ్చయ్య ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేకును కట్ చేయటం జరిగింది. మహానేత స్వర్గీయ వైఎస్. రాజశేఖరరెడ్డి మరణంతరం రాష్ట్రం అందకరంగా మారిందని పేదప్రజల సంక్షేమం గురించి పట్టించుకునే నాధుడే కరువైన నేపథ్యంలో పేదప్రజలకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చి పేదప్రజల కోసం పార్టీని స్థాపించటం జరిగిందని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నవరత్నా పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, పాతూరి. రామిరెడ్డి, సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, బొమ్మిన. అల్లయ్య, విద్య కమిటీ చైర్మన్ ఆతుకూరి. గోపి, అంతరగడ్డ. ఏసోబు, చింతపల్లి రామకృష్ణయ్య, ఒప్పిచర్ల సర్పంచ్ రామాదేని. అంజయ్య, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, కోమెర. కొండ, చోట కరీమ్, చింతల. శ్రీను, మస్తాన్, చింతపల్లి సురే. వెంకటేశ్వర్లు, బత్తుల. రాముడు, శ్రీను, ఆదినారాయణ కాలనీ సుభాని, బత్తుల. భైరగి, జక్కా. నరసింహరావు, చల్లా. అనిల్, బందర్. బుడేసా, చినకొదమగుండ్ల సర్పంచ్ వీరారెడ్డి, పేటసన్నేగండ్ల ఎంపీటీసీ గాడిపత్రి. పూర్ణయ్య, కారంపూడి ఉపసర్పంచ్ సురే. అంకారావు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో చీరాల సందీప్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



చీరాల, మార్చి 12, ప్రజాపాలన : అంతర్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో, చీరాల సందీప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు, తమ సత్తా చాటి, చీరాల కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పారు.జవహర్లాల్ నెహ్రూ మెమోరియల్ తరపున, చిలకలూరిపేటలో నిర్వహించిన, అంతర్రా ష్ట్ర స్థాయి కరాటే పోటీలలో, చీరాల సందీప్ ఇంగ్లీష్మీడియం హైస్కూల్ విద్యార్థులు,పలు మెడల్స్, ప్రశంసా పత్రాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. కటా విభాగములో, జూనియర్ రెడ్ బెల్ట్ స్థాయిలో జరిగిన పోటీ లలో, ఏ.భవ్యశ్రీదేవి గోల్డ్ మెడల్ ను గెలిచి చీరాల సత్తా చాటింది. ఎల్లో బెల్ట్ సీనియర్స్ విభాగములో జరిగిన పోటీలలో, సిహెచ్ పూజిత ద్వితీయ బహుమతిని, ఆర్.సాహితీ తృతీయ బహుమతిని గెలుచుకోగా, ఎల్లో బెల్ట్ జూనియర్ విభాగంలో జరిగిన పోటీలలో ఏ.వసంత కటా విభాగంలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుని, చీరాల సత్తాను చాటి చెప్పారు. వీరందరూ చీరాలలోని సందీప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులే కావడం విశేషం. సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపకులు, ఆంగ్ల ద్రోణాచార్యులు డాక్టర్ టి.వెంకటేశ్వర్లు(టి.వి. సార్)పోటీలలో గెలిచిన విజేతలను, శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ నక్కల శివప్రసాద్ ను ప్రశంసించారు.

## బాలుడి వైద్యానికి ప్రెస్ క్లబ్ 10 వేలు చేయూత



గోకవరం ప్రజాపాలన మార్చ్ 12: తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామానికి చెందిన పోట్నూరి సతీష్ దంపతులకు రెండున్నర సంవత్సరాల అక్షయ్ రామ్ బోన్ మేరో వ్యాధితో చెన్నై వేలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం నిమిత్తం 30 లక్షల వరకు అవుతుందని వైద్యులు తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితుల్లో. తమ బిడ్డకు వైద్యం చేయించే స్తోమత లేక తమ చిన్నారి ప్రాణం కాపాడేందుకు దాతల సహాయం కోరారు. గోకవరం మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు మొదటగా స్పందించి పార్టీల కతీతంగా చిన్నారి అక్షయ్ రామ్ ప్రాణం నిలిపేందుకు దాతల సహకారానికి పిలుపునిచ్చారు. దీంతో మండల వ్యాప్తంగా అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్పందించడంతో సుమారుగా 11 లక్షల వరకు వారి తల్లిదండ్రులకు వెళ్లాయని. అందులో భాగంగా ది గోకవరం ప్రెస్ క్లబ్. చైర్మన్ రౌతు పండు పిలుపుమేరకు 2వా శనివారం ప్రెస్ క్లబ్ సమావేశమై సభ్యులు తమ వంతు సహాయంగా గోకవరం ప్రెస్ క్లబ్ తరపున అక్షయ్ రామ్ కుటుంబనికి సభ్యులకు 10 వేల ఆర్థిక సాయం అందించారు. ప్రెస్ క్లబ్ చైర్మన్ రౌతు పండు, మాట్లాడుతూ మీడియా అంటే కేవలం వార్తలు ప్రచురించడమే కాదని, సామాజిక బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. గోకవరం ప్రెస్ క్లబ్ మిత్రులు చిన్నారి వైద్యానికి సహకారం అందించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్రి శివరామకృష్ణ, కార్యవర్గ సభ్యులు అలమండ శ్రీను, పడాల వీరభద్రరావు, పెనుగొండ సత్యానంద్,అల్లాడి సింహాచలం,కరాచు.శివ రామకృష్ణ ఈనాడు రాజా, తోలేటి రాంప్రసాద్, టింకు, వైవి సత్యనారాయణ, జాజుల సత్తిబాబు, మైహిపాల పాండు, ఎస్.కె. గని, కొంగారపు రాజు, వరసాల గుబ్బరాజు,మెప్పెల్లి జయరాజు కాకర విష్ణు,గొల్లంపూడి ఆనంద్, శ్యామ్, బాతు ఆనంద్ మేటపర్తి ఆనంద్. తదితరులు పాల్గొన్నారు

## వేల్పుల పద్మకుమారి అద్వర్యంలో ఘనంగా వై.ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెనుగంచిప్రోలు మార్చ్ 12ప్రజాపాలనప్రతినిధి:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ఆధ్వర్యంలో స్థానిక తుఫాను కాలనీ వైఎ స్ఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే అభి వృద్ధిలో ఆంధ్రప్రదేశ్ జిడిపి రేటు 11.4% ఉందని ఆ మె తెలిపారు అభివృద్ధితోపాటు సంక్షేమంలో కూడా ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వం అగ్రస్థానంలో నిలిచిందని అ న్నారు జగనన్న పాలన చూసి ప్రజలు ముగ్ధులవుతు న్నారని అన్నారు దీనికి తామంతా గర్వపడుతు న్నా మని హర్షధ్వానాల మధ్య తెలిపారు. పాత సినిమా హాల్ సెంటర్ నందు సీనియర్ వైస్సార్ సీపీ నాయ కులు వేల్పుల రవికుమార్ తన సొంత ఖర్చులతో నిర్మించిన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో వైస్సార్ సీపీ సీని యర్ నాయకులు వేల్పుల రవికుమార్ .మండల మ హిళా సమైక్య అధ్యక్షులు కాకాని పద్మ జగ్గయ్యపేట నియోజకవర్గ యువజన నాయకులు రంగిశెట్టి దుర్గా ప్రసాద్ వార్డు సభ్యుల బత్తుల ఆంజనేయులు బత్తు ల వెంకటనర్సు సచివాలయ కన్వీనర్ గడ్డాతి వెంక టరత్నం చింతల రాజ్ కుమార్ చల్లా నాగరాజు గుం జి లక్ష్మణరావు మల్లెబోయిన సైదులు పకాలపా టి శ్రీనివాసరావు మహిళలు తదితరులు పాల్గొన్నా రు

## 2024 లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:ఆదివారం స్థానిక పేపర్ మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ సాయి కళ్యాణ మండపం ప్రక్కన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ ఘనంగా జరిగినది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ.కె. విశ్వేశ్వర రెడ్డి, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు, కార్మిక నాయకులు ప్రవీణ్ చౌదరి లతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను పేపర్ మిల్ సెంటర్లో ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి యువజనులను, శ్రామికులను, రైతులను, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి సేవ చేయాలనే దూర దృష్టితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి 12 సంవత్సరాలు పూర్తయి 13వ సంవత్సరములో అడుగుపెడుతున్న సందర్భంగా టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావానికి ముందు నుంచి కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో ప్రయాణించి పార్టీ స్థాపించిన తర్వాత కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తుపెట్టుకొని కార్యకర్తలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరి, ప్రతి ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు విశేషంగా కృషిచేసి పార్టీ విధానాలను, పార్టీ చేసే మంచి కార్యక్రమాలను, పార్టీ పేద ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి 2024లో తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చేసేవరకు నిద్ర పోకూడదని కోరారు.ఈ సందర్భంగా మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బర్రె కొండబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుల వలె పనిచేసి పార్టీ విజయానికి విశేషంగా కృషి చేయాలని అన్నారు. కార్మిక నాయకులు ప్రవీణ్ చౌదరి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ కార్మికుల అభివృద్ధికి పాటుపడే పార్టీ అని దానికి అనుగుణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు ఉన్నాయి అని అన్నారు.ఈ వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పేపర్ మిల్ సెంటర్లో ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు మరియు కేకును పంచిపెట్టినారు.ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కొంచాడా ఈశ్వర్, రేగుళ్ల బాల శ్రీధర్, జాలా నటరాజ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## సీనియర్ నేత మాజీ మంత్రి రఘువీరా రెడ్డిని కలవనున్న గాలి గుణశేఖర్ నాయుడు



శ్రీకాలహాస్తి ప్రజాపాలన న్యూస్ : రఘువీరా రెడ్డి నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పరిస్థితులు ఆలయొక్క విశేషాలు తెలుసుకోవాలని అలాగే ప్రస్తుత రాజకీయ పరిస్థితులు విశ్లేషణ కోసం రఘువీరా రెడ్డి గారి నీ కలవనున్నారు అలాగే రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులు ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన అలాగే కొన్ని సామాజిక వర్గాల వారి వాటి గురించి చర్చించడానికి రఘువీరా రెడ్డి గారి నివాసానికి వెళ్లి వ్యక్తిగతంగా కలవనున్నారు పలు రాజకీయ అంశాల గురించి చర్చించడం కోసమని తెలుస్తుంది అయితే గాలి గుణశేఖర్ నాయుడు కాంగ్రెస్ వైపు ప్రయాణం చేస్తాడా లేక రఘువీరా రెడ్డి గారిని వైఎస్ఆర్సిపి పార్టీలోకి ఆహ్వానిస్తారా అనేది తెలియాల్సి ఉంది అయితే కనుక గాలి గుణశేఖర్ నాయుడు గతం నుండి కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తి ప్రస్తుతం శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రాష్ట్ర సీఎం గారైన వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద ఇష్టంతో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కూడా తెలుస్తుంది ప్రస్తుత పరిస్థితులు ఎవరు ఎటు ప్రయాణిస్తారో తెలియాల్సి ఉంది

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కంచికచర్ల మార్చ్ 12 ప్రజాపాలన ప్రతినిధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణం లో ఎమ్మెల్సీ మొండితో అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా అంజలి ఘటించారు అనంతరం పార్టీ జెండాను ఎ గురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించారన్నారురా ను న్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజా రిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, మండల పార్టీ క న్వీనర్ నన్నపనేని నరసింహారావు, సొసైటీ అధ్యక్షు లు కాలవ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీను మణి బాబు కుమార్తె వినీల డాక్టర్ పట్టా స్వీకరణ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 12: జగ్గంపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికత జెవిఆర్ గ్రూప్ అధినేత జీను మణిబాబు, విజయ దంపతుల ఏకైక కుమార్తె వినీల జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో డాక్టర్ చదువు పూర్తి చేసుకుని హౌస్ సర్జన్ గా డాక్టర్ పట్టా ఆదివారం తీసుకున్నారు. సందర్భంగా వినీల మాట్లాడుతూ మా జీను వారి కుటుంబంలో మొట్టమొదటి డాక్టర్ గా నేను చదువుకోవడం చాలా సంతోషంగా ఉందని నాకు అన్ని రకాలుగా సహకరించిన నా తల్లిదండ్రులకు ఏ ప్పటికీ రుణపడి ఉంటారని పేద ప్రజల వైద్యం కోసం అన్ని విధాలా సహకరిస్తానని అన్నారు. డాక్టర్ వినీలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొవ్వలికి జర్నలిస్టుల ఆత్మీయ సన్మానం



నరసాపురం, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ ను స్థాపించి సమాజానికి అనేక విధాలుగా సేవలు అందిస్తున్న కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అభినందనీయుడని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రంలో నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ విద్యా, వైద్య, సామాజిక, ఆధ్యాత్మిక రంగాలలో సమాజానికి కొవ్వలి రామ్మోహన్ నాయుడు అందిస్తున్న విశిష్ట సేవలను వారు కొనియాడారు. డబ్బు సంపాదించే వారు సమాజంలో అనేకమంది ఉన్నారని కానీ తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజం సేవకు వినియోగించేవారు కొద్దిమంది మాత్రమే ఉంటారని వారిలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు అగ్రస్థానంలో నిలుస్తారని ఆయన అనేకమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తనను సన్మానించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తనకు అండగా నిలుస్తున్న జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజానికి మరిన్ని సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ జర్నలిస్టులు, కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి

గుంటూరు మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి : గుంటూరు మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ గా నియమితులైన మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి మరియు పట్టణ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ముస్తఫా శనివారం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ని, మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు.. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి ని అభినందించి , ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు పనిచేసి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## నరేంద్రపురం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం: పాల్గొన కోండేటి, గన్నవరపు



పి. గన్నవరం మార్చి11 ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం పి. గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామంలో శనివారం "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు , అయినవిల్లి జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, మరియు మండల పార్టీ అధ్యక్షులు నక్క వెంకటేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, జల్లి శ్రీనివాస్, కొంబతుల శేఖర్, పప్పుల కర్ణ, గుత్తుల త్రిమూర్తులు, విజయ్, పెచ్చెట్టి రాంబాబు, జి. రాజ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరికిరేవుల లో వై.సి.పి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని ఆరికిరేవుల గ్రామంలో పంచాయతీ సర్పంచ్ మట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12వ తేదీన 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతుంది సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ నేతృత్వంలో గడచిన 12 ఏళ్ళలో ఎన్నో సవాళ్ళను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అన్ని హామీలు అమలు చేయడమే కాక, చెప్పని హామీలతోపాటు, అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నారు. అని ఆయన అన్నారు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ జెండాలు ఎగురవేసి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమరదేవంలో వై.సి.పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమారదేవం లో పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12వ తేదీన 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ నేతృత్వంలో గడచిన 12 ఏళ్ళలో ఎన్నో సవాళ్ళను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అన్ని హామీలు అమలు చేయడమే కాక, చెప్పని హామీలతోపాటు, అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాలు ఎగురవేసి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తిరుపతి ప్రజా పాలన ప్రతినిధి: తిరుపతి ఎంపీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయి, 13వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ముందుగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మద్దిలో గురుమూర్తి గారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావంలో చాలా ఉడుదుడుకులు అవమానాలు , ఇతరపార్టీలు నుంచి అనేక బాధలను అనుభవించి మన రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించిన మన ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రెడ్డి అనీతెలియజేశారు. ఈ వేడుకల్లో జై జగన్ జై వైయస్సార్ అనే నినాదాలతో పార్టీ కార్యాలయం మారు మ్రోగింది. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

# అనుపాలెం గ్రామంలో ఘనంగా జరిగిన వైఎస్ఆర్సిపి ఆవిర్భావ వేడుకలు: సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి : వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల స్ఫూర్తితో పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేటికి 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామ సచివాలయం దగ్గర ఆదివారం సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. యాంకర్ వాయిస్ :-సర్పంచ్ మాట్లాడుతూ ముందుగా పార్టీ శ్రేణులకు ,శ్రేయోభిలాషులకు, అభిమానులకు గ్రామ పెద్దలకి ,రాష్ట్ర ప్రజలందరికీ వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియవరుచారు. పార్టీ ప్రారంభించిన దగ్గరనుంచి వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి గారు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజలకు దగ్గరయ్యారు. రాష్ట్ర ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన జగనన్న కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించి భారతదేశ చరిత్రలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు నిలిచారన్నారు. ప్రపంచమే ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా జగనన్న ప్రజాస్వామ్య పరిపాలన అందిస్తున్నారు అన్నారు. జగనన్న దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు తీసుకోని వచ్చి గడిచిన మూడేళ్లలో 98.50% శాతం పథకాలు అందించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇంత గొప్ప మహా నాయకులు, జనం మెచ్చిన జననేత జగనన్నను 2024వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చేసే అంతవరకు మనం అందరం ఆహార్నిశలు కష్టపడాలని ఈ సందర్భంగా తెలిపారు. బైట్ :- గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ యార్డ్ డైరెక్టర్ అన్నపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మిరియాల శ్రీను ,అంచులు విజయకృష్ణ తోట రఘునాథరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నల్లగొర్ల తిరుపతమ్మ అంజయ్య,తోట వీరస్వామి సచివాలయం కన్వీనర్లు ఆలా బ్రహ్మయ్య , కొమిరా శీను, అన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గోవింద్ శ్రీలక్ష్మి, తాపీ మేస్త్రి వలి,కోమేర బూసి , గ్రామ వార్డు మెంబర్లు ,గ్రామ వాలంటీర్లు ,గృహ సారథులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో రఘురామ్ ఆధ్వర్యంలో ఘనంగా 13 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :సుపరిపాలనకు పర్యాయపదం జగనన్న ప్రభుత్వం అని జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట నియోజకవర్గ కేంద్రం లో వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, జగ్గంపేట సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న జడ్పీటీసీ బిందుమాధవి స్వర్గీయ వై యస్ ఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మాట్లాల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు, మ్యానిఫెస్టోలో 95% హామీలు అమలు పరచి సుపరిపాలన అందిస్తుంది అన్నారు. ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ జగ్గంపేటకు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి అవినాభావ సంబంధం ఉందని, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేటలో పుట్టిన పార్టీ అని పార్టీ పేరును 2011 మార్చి 11 న జగ్గంపేటలో జగనన్న ప్రకటించారని, మార్చి 12 అంటే ఇదే రోజు ఇడుపులపాయలో వైయస్ ఆర్ సమాధివద్ద పార్టీ జెండా ఆవిష్కరించారన్నారు. ఈ జెండా ఎందరో పేదల జీవితాలను మార్చిందని, నమ్మకాన్ని, విలువలు, విశ్వసనీయత కు నిలువుటద్దం అన్నారు. జగనన్న జగ్గంపేట మీద ఉంచిన నమ్మకాన్ని జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు వమ్ము చేయలేదని రెండు సార్లు 2014 లోను, 2019 లోను పార్టీని గెలిపించారని, 2024 లో మరొక సారి జగ్గంపేటలో వై యస్ ఆర్ పార్టీ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తామని, వ్రాసి పెట్టుకోమని ప్రతిపక్షాలకు సవాలు విసిరారు. నియోజకవర్గ కేంద్రంలో ఈ రోజులానే ఈ జెండా 2024లో ఎగురుతుందన్నారు. ఆ గెలుపుకు కార్యకర్తలు అందరూ సైనికులు లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని,మా కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేస్తారే కానీ పెత్తనం చేయాలనుకోమని అన్నారు.జగ్గంపేట నియోజకవర్గంలో పార్టీ ని నాయకులు మోసం చేస్తారే కానీ మాలాంటి నిబద్ధత గల కార్యకర్తలకు నియోజకవర్గంలో కొదవ లేదన్నారు.మాకు పార్టీ గెలుపు మాత్రమే ముఖ్యమన్నారు, ఈ వేడుకలలో సేవా కార్యక్రమంలో భాగంగా పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. కేక్ లు, స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి పద్మ శ్రీనివాస్, ఆకుల సూర్యభవానీ శ్రీధర్, చెరుకూరి మేరీ విజయ జయరాజ్,చిట్టిమాని సత్యనారాయణ, పెద్దాడ రాజబాబు, నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కాపవరపు ప్రసాద్, పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే అజెండా

**ప్రతి గుండెకు అండగా వైఎస్సార్ సిపి జెండా**
**ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం**



సత్తెనపల్లి:ప్రజాపాలన ప్రతినిధి: అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆశయాలు, సంక్షేమవే అజెండాగా, ప్రతి గుండెకు వైఎస్ఆర్ సిపి జెండా అండగా నిలిచిందనిలి ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం వైయస్ఆర్ సిపి 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా లిరాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబులి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఆదివారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత మహానేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మునిసిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, రూరల్ పార్టీ అధ్యక్షులు రావిపాటి పురుషోత్తం రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్లెం విజయభాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ తదితరులు మాట్లాడుతూ యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు సాహసోపేతమైన నిర్ణయాలతో ముందుకు సాగుతుందన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి , గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో... మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్, కౌన్సిలర్లు తోట వెంకటేశ్వరావు,అవ్వారు శీను,నాయకులు షేక్ ఈసా,పెద్దింటి వెంకటేశ్వర్లు, పాకాలపాడు సొసైటీ అధ్యక్షులు కొర్లకుంట్ల వెంకటేశ్వర్లు, ధూళిపాళ్ల సొసైటీ బ్యాంకు అధ్యక్షులు, నల్లబోతు వీరాంజనేయులు, పార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్య పాండ్యాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



రేణిగుంట ప్రజాపాలన ప్రతినిధి:రేణిగుంట లోని మర్చంట్ సంగం అధ్యక్షుడు రాజ్య పాండ్యాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాజ్య పాండ్యన్ గత కాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందడం జరిగింది. రాజ్యాన్నికు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం



గుంటూరు మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరం, బృందావన్ గార్డెన్స్ 6వ లైన్ లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ కార్యాలయం నందు ప్రభుత్వవిప్,మాజీమంత్రివర్యులు, గుంటూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అధ్యక్షతన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటిగా జిల్లా పార్టీ అధ్యక్షులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయగ, నాయకులు అందరూ జెండా వందనము చేశారు. మరియు కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ గారు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా గారు, తాడికొండ ఏమ్మెల్యే శ్రీదేవి గారు, ఎమ్మెల్సీ చంద్రగిరి యేసు రత్నం గారు, టిటిడి బోర్డు ప్రత్యేక ఆహ్వానీతులు తాడిశెట్టి మురళి గారు, ఫిరంగిపురం మండల అధ్యక్షులు షేక్ షహీలా నర్గీస్, పార్టీ జిల్లా పంచాయితీ రాజ్ వింగ్ అధ్యక్షులు మాధా రాధాకృష్ణ మూర్తి, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు కళ్ళం హరికృష్ణా రెడ్డి, జిల్లా వైయస్ఆర్ టియు అధ్యక్షులు సుందర రెడ్డి, జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు వై షేక్, జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు కృష్ణ మోహన్, వైయస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అత్తోట జోసెఫ్ కుమార్, మైనారిటీ సెల్ నాయకులు షేక్ మస్తాన్ వలి, యస్ టి సెల్ నాయకులు భీకు నాయక్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, చైర్ పర్సన్లు, ఎంపీపీ లు, కార్పొరేటర్లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుభంద విభాగం అధ్యక్షులు, ముఖ్య నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## ప్రజల కోసమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి:వైఎస్ఆ ర్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో పార్టీ కార్యాలయంలో అనేకమంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య స్థానిక ఎమ్మెల్యే జగన్మోహన్ రావు ఘనంగా నిర్వహించారు ఈ కా ర్యక్రమంలో భాగంగా వైసీపీ పార్టీ పతాకాన్ని ఎగరవే సి కేకును కోసి అభిమానులకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో మార్పులకు నాంది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన జరిగిందన్నారు గతఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99% శాతం అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డన్నారుఒక్క వైయస్ జగన్ తో మొదలైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 80% శాతం ఓట్లు సాధించి 151 స్థానాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధి కారాన్ని సాధించిందన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు .

# ఎన్టీఆర్ కోసం ప్రాణం ఇస్తా.. తీస్తా: కమెడియన్

టాలీవుడ్ లో కమెడియన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటుడు రఘు. తారక్ సినిమాల తర్వాత నటుడిగా అతను టాలీవుడ్ లో సక్సెస్ అయ్యాడు అని అందరికి తెలిసిందే. అలాగే జూనియర్ ఎన్టీఆర్ అంటే అతనికి విపరీతమైన అభిమానం. అలాగే ఇద్దరు మంచి స్నేహితులు కూడా. ఈ విషయాన్ని కమెడియన్ రఘు చాలా సార్లు చెప్పారు. ఇదిలా ఉంటే తాజాగా ఓ యుట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో రఘు సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తెలంగాణ యాసలో డైలాగ్స్ చెబుతూ విలన్ గ్యాంగ్ లో కామెడీ చేసే రఘుకి మంచి ఫాలోయింగ్



కూడా ఉంది. సినిమా ఇండస్ట్రీలోకి రాకముందు తాను సాఫ్ట్ వేర్ జాబ్ చేసేవాడిని అని తెలిపారు. అయితే జాబ్ చేస్తూనే సెటిల్మెంట్ లు దందాలు కూడా చేస్తూ ఉండేవాడిని అని అన్నారు. కాలేజీ రోజుల నుంచి రౌదీయిజం చేసే అలవాటు ఉందని అన్నారు.తనకి తారక్ బెస్ట్ ఫ్రెండ్ అని చిన్న వయస్సు నుంచి తారక్ తో తనకి స్నేహం ఉందని పేర్కొన్నారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ కోసం ఏం చేయడానికి అయినా తాను సిద్ధం అని తెలిపాడు. ప్రాణం ఇవ్వడానికి అయినా ప్రాణం తీయడానికి అయినా సిద్ధంగా ఉంటానని తెలిపారు. పలానా వ్యక్తి ఇలా తనని అన్నాడు అని తారక్ ఒక్క మాట చెబితే తెల్లారేసరికి వారి ప్రాణం తీసేస్తా. అందులో ఎలాంటి మొహమాటం ఉండదు. జైలుకి వెళ్ళడానికి కూడా సిద్ధమే. తారక్ అంటే తనకి అంత ఇష్టం అని రఘు తెలిపారు. తారక్ తన బాడీలో సగంగా మారిపోయాడని తెలిపారు. అలాగే ఏపీకి భవిష్యత్తులో జూనియర్ ఎన్టీఆర్ కచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారని అయితే ఎప్పుడనేది తాను చెప్పలేనని రఘు కారుమంచి చెప్పడం విశేషం. తారక్ రాజకీయాలలోకి వస్తే మాత్రం అతనిని లీడర్ గా ప్రజలు ఒప్పుకుంటారు అని రఘు తెలిపారు. ఇప్పుడు ఈయన చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్ లో సంచలనంగా మారాయి.

# ఈ ఉషాకిరణాలు.. మళ్లీ మొదలుపెట్టారోచ్..!




ఈ ఉషా కిరణాలు తిమిర సంహరణాలు అంటూ ఉషాకిరణ్ మూవీస్ సినిమాల్లోనే కాదు సీరియల్స్ లో కూడా ఇది రావాల్సిందే. ఎన్నో దశాబ్దాలుగా ఇది చూస్తున్నాం. ఉషాకిరణ్ మూవీస్ నుంచి ఎన్నో గొప్ప సినిమాలు వచ్చాయి. విలువలతో కూడిన సినిమాలు తీశారు రామోజీరావు. కేవలం కమర్షియల్ హిట్ సినిమాలే కాకుండా కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు చిన్న సినిమాలతో కూడా అవార్డులు అందుకున్నారు. ఉషాకిరణ్ మూవీస్ నుంచి ఇప్పటివరకు 80 సినిమాల దాకా వచ్చాయి. చాలా కాలంగా వారు సినిమాలు చేయడం మానేశారు. రామోజీరావు యాక్టివ్ గా లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని చెప్పుకోవచ్చు.అంతేకాదు ఉషాకిరణ్ మూవీస్ ఎక్కువగా స్మాల్ బడ్జెట్ సినిమాలే తీసేవారు. నిన్న మొన్నటిదాకా లో బడ్జెట్ సినిమాలను చూడాలన్న ఆడియన్స్ అనాసక్తి తెలిసిందే. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది చిన్న సినిమా పెద్ద సినిమా కాదు కంటెంట్ ఉన్న సినిమా కథాబలం ఉన్న సినిమా అంటూ చెబుతున్నారు. అందుకే ఉషాకిరణ్ మూవీస్ వారు మళ్లీ తిరిగి వారి ప్రొడక్షన్ లో సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యారు. ఆల్రెడీ ఇ సత్తిబాబు డైరెక్షన్ లో మ్యాచ్ ఫిక్సింగ్ అనే సినిమా పూర్తి చేశారట.అంతా కొత్తవారితోనే తెరకెక్కిన ఈ సినిమా అసలైతే ఈటీవీ విన్ అనే వారి సొంత ఓటీటీ కోసం తీసినా అవుట్ పుట్ బాగా రావడం చిన్న సినిమాలకు ఇప్పుడు ప్రేక్షకుల ఆదరణ లభిస్తుండడం వల్ల ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఉషాకిరణ్ నుంచి సినిమా అంటే తప్పకుండా సినిమా మీద అంచనాలు ఉన్నట్టే. అల్లరి నరేష్ తో అప్పట్లో వరుస సినిమాలు చేసిన ఈ సత్తిబాబు ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ ఎలాంటి సినిమాతో వస్తున్నారో చూడాలి. ఉషాకిరణ్ మూవీస్ వరుస సినిమాలు చేయడం మొదలు పెడితే మాత్రం రామోజీ ఫిల్మ్ సిటీలో ఇంకా ఎక్కువ మంది సినీ కార్మికులకు పని దొరుకుతుందని చెప్పొచ్చు.

# వారికి సారీ చెప్పిన 'రానా నాయుడు'



ఎప్పుడెప్పుడా అని ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న రానా నాయుడు వెబ్ సిరీస్ ఎట్టకేలకు నెట్ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇక ఈ వెబ్ సిరీస్ చూసిన ప్రేక్షకులు... విమర్శలు చేస్తున్నారు. ముందు నుంచే ఈ వెబ్ సిరీస్ను ఒంటరిగా చూడాలని దగ్గుబాటి హీరోలు చెప్పినా.. ఫ్యామిలీ హీరోగా తిరుగులేని అభిమానగణం ఉన్న వెంకీ ఫ్యాన్స్ అవన్నీ పట్టించుకోకుండా సిరీస్ ను చూడటం మొదలు పెట్టగా... తీరా మొదటి ఎపిసోడ్ మొదలు పెట్టగానే.. న్యూడ్ సీన్స్ విచ్చలవిడిగా బూతులు చూసి వెంకీ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. వెంకీ మామ ఏంటి ఇలాంటి సిరీస్ చేశాడు అని తీవ్రంగా నిరాశపడుతున్నారు.ఇక దీనిపై స్పందించిన రానా... సిరీస్ను అసహ్యించుకుంటోన్న వారికి సారీ చెప్పారు. ట్విట్టర్ వేదికగా రానా అభిమానులకు ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. మరోవైపు ఈ క్రైమ్ యాక్షన్ డ్రామా నెట్ఫ్లిక్స్ ట్రెండింగ్లోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తమ సిరీస్ కు ఇంతటి ఆదరణ అందించిన సినీ ప్రియులకు థాంక్స్ అంటూ ట్వీట్ చేశాడు. అలాగే ఈ సిరీస్ ను కుటుంబంతో కాకుండా ప్రతి ఒక్కరూ ఒంటరిగా చూడాలని మరోసారి చెప్పాడు.అమెరికన్ క్రైమ్ డ్రామా సిరీస్ 'రే డోనోవన్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ తెరకెక్కింది. కరన్ అన్షుమాన్ సుపర్న్ వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ సిరీస్లో మొత్తం పది ఎపిసోడ్లు ఉన్నాయి. ఒక్కో ఎపిసోడ్ 45-50 నిమిషాల నిడివిని కలిగి ఉన్నాయి. ప్రతి ఎపిసోడ్ లో బూతు సీన్స్ అసభ్య పదజాలంతో ఉండటం తో ఫ్యాన్స్ దీనిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సిరీస్ తెలుగు హిందీతో పాటు తమిళ్ మలయాళం స్పానిష్ భాషల్లో అందుబాటులో ఉంది.మూడు దశాబ్దాల సినీ కెరీర్లో వెంకటేష్ దాదాపు చేసినవన్నీ ఫ్యామిలీ సినిమాలే. ముఖ్యంగా వెంకటేష్కు ఫ్యామిలీ ఆడియెన్స్ లో ఉన్న క్రేజ్ వేరు. ఆయన సినిమా వస్తుందంటే థియేటర్ ల వద్ద ఫ్యామిలీ ఆడియెన్స్ చేసే హంగామా అంతా ఇంతా కాదు. అలాంటి పేరున్న వెంకటేష్ ఇలాంటి వెబ్ సిరీస్లో నటించడంతో అందరూ షాక్ తింటున్నారు. మంచి ఇమేజ్ ని పక్కన పెట్టి వెంకీ రానా ఇలాంటి సిరీస్ లో నటించడాన్ని వాళ్లు తప్పు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రానా వాళ్లందరికీ క్షమాపణలు చెప్పారు. ఇక చూడాలి ఈ వెబ్ సిరీస్ పై ప్రేక్షకులు ఇంకా ఏ విధంగా స్పందిస్తారో అని.

# ఆ మూడింటి మధ్యలో 'రంగమార్తాండ' రయ్ రయ్!




ఎట్టకేలకు కృష్ణవంశీ దర్శకత్వం వహించిన రంగమార్తాండ రిలీజ్ కి రెడీ అయిన సంగతి తెలిసిందే. మార్చి 22న సినిమా ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఎన్నో అవాంతరాలు..అడ్డంకులు దాటుకుని వస్తోన్న చిత్రమిది. రావడం ఆలస్యమైనా? రంగమార్తాండ మాత్రం రిలీజ్ కి ముందే విమర్శకుల ప్రశంసలందు కుంటుంది. సెలబ్రిటీలకు వేసిన స్పెషల్ షోకి అన్ని వైపులా పాజిటివ్ టాక్ వినిపిస్తుంది.కొన్ని సన్నివేశా లు ఎంతో హృద్యంగా చిత్రీకరించారని వంశీ పనితనాన్ని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. తొలి నుంచి సినిమా కృష్ణ వంశీ పేరుతోనే జనాల్లోకి వెళ్లింది. అటుపై ప్రకాష్ రాజ్..బ్రహ్మానందం నటులు సినిమాకి అదనపు బలంగా కలిసొచ్చారు. అయితే ఇలా ఎంత పాజిటివ్ వైబ్ కనిపించినా రిలీజ్ అన్నది కూడా అంతే కీలకం. రంగమార్తాండ రిలీజ్ తేదీ విషయమే అభిమానుల్ని కంగారు పెడుతున్నట్లు కనిపిస్తుంది.ఐదు రోజుల గ్యాప్ లోనే విశ్వక్ సేన్ నటించిన ధమ్కీ రిలీజ్ అవుతుంది. యంగ్ హీరోకి యూత్ లో ఉన్న క్రేజ్ కొంత వరకూ కుర్రాళ్ల ని థియేటర్ కి రప్పిస్తుంది. దీనికి తోడు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్కి యంగ్ టైగర్ ఎన్టీఆర్ తీసుకురావడం వంటి సన్నివేశాలు సినిమాకి కాస్త హైప్ ని తీసుకొచ్చాయి.

# విశ్వాసం మిమ్మల్ని ప్రశాంతంగా ఉంచుతుంది!: సమంత



దేవునిపై ఎవరి నమ్మకాలు వారికి ఉంటాయి. కొందరు నాస్తికత్వాన్ని ఆశ్రయిస్తే మరికొందరు ఆస్తికులుగా ఉంటారు. ఇంకొందరు మధ్యే మార్గంగా నమ్మకాలను కొనసాగిస్తారు. ఇప్పుడు సమంత రూత్ ప్రభు దేవుడిపై విశ్వాసం ఉంచారు. గత కొన్నేళ్లుగా సమంత కెరీర్ పరంగా ఆశించినది సాధించినా వ్యక్తిగత జీవితంలో రకరకాల సమస్యలను ఎదుర్కొంటున్న మాట వాస్తవం. నాగచైతన్యతో బ్రేకప్.. ఆ తర్వాత మయోసైటిస్ అనే రుగ్మత తన లైఫ్ లో ఊహించని పరిణామాలు. కారణం ఏదైనా దేవునిపై విశ్వాసం ఉంచితే అది ప్రతి ఒక్కరినీ ముందుకు నడిపిస్తుందని సమంత బలంగా నమ్ముతున్నారు. తాజాగా సమంత దైవంపై తన నమ్మకాన్ని బహిరంగంగా వెల్లడించారు. మహా శక్తి ముందు తపో ముద్రలో కనిపించిన సమంత అందుకు సంబంధించిన ఫోటోని షేర్ చేసారు.కొన్నిసార్లు ఇది మానవాతీత బలాన్ని తీసుకోదు... విశ్వాసం మిమ్మల్ని ముందుకు తీసుకువెళుతుంది. విశ్వాసం మిమ్మల్ని ప్రశాంతంగా ఉంచుతుంది... విశ్వాసం మీ గురువుగా మీ స్నేహితునిగా మారుతుంది. విశ్వాసం మిమ్మల్ని మానవాతీతంగా చేస్తుంది.. అంటూ సమంత డివోషనల్ టచ్ తో కొన్ని లైన్స్ ని చెప్పడం ఆసక్తికరం. సమంతలోని ఈ మార్పును పరిశీలించాక తనలో ప్రవేశించిన ఆధ్యాత్మికతను అర్థం చేసుకోవచ్చు. అయితే ఒక అభిమాని తనను ప్రశ్నిస్తూ... "అవును.. విమోచకుడైన క్రీస్తుపై కూడా విశ్వాసం ఉంచండి.." అని సూచించాడు. మీరు యేసు వద్దకు తిరిగి రావాలని నేను ప్రార్థిస్తున్నానని వ్యాఖ్యానించాడు.సమంతా రూత్ ప్రభు ప్రస్తుతం భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నటి. సిటాడెల్ ఇండియన్ స్పిన్-ఆఫ్ సిరీస్ లో సామ్ నటిస్తోంది. ప్రియాంకతో పాటు రిచర్డ్ మాడెన్ నటించిన వెబ్ సిరీస్ పేరెంట్ ఇన్ స్టాల్ మెంట్ కు రస్సో బ్రదర్స్ దర్శకత్వం వహించగా భారతీయ వెర్షన్ కు రాజ్ డికె దర్శకత్వం వహిస్తున్నారు. ఇండియన్ వెర్షన్ లో సమంతతో పాటు వరుణ్ ధావన్ నటిస్తున్నారు.సమంతా రూత్ ప్రభు ఇటీవల సిటాడెల్ సహచరులతో ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసారు. వీటిలో ఒక ఫోటోలో తన దర్శకులు రాజ్ %డ% డికెతో కనిపించారు. రెండవ ఫోటోలో వరుణ్ ధావన్ కనిపించాడు. క్యాప్షన్ లో సామ్ దర్శకులను ట్యాగ్ చేస్తూ"ఓన్లీ (హార్ట్ ఎమోజి)" అని వ్యాఖ్యను జోడించింది. వరుణ్ ధావన్ హార్ట్ ఎమోజీతో రిప్లై ఇచ్చాడు. సమంత రూత్ ప్రభు -రాజ్ %డ% డికె గతంలో ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ కి కలిసి పనిచేశారు. సిటాడెల్ అనే గూఢచారి సంస్థ ఈ ప్రపంచాన్ని దుష్టుల భారి నుంచి కాపాడేందుకు ఏం చేసింది? అన్నదే కథాంశం. ఇందులో యాక్షన్ ప్యాక్డ్ రోల్స్ లో ప్రధాన పాత్రధారులు నటిస్తున్నారు. ప్రియాంక చోప్రా నటించిన సిటాడెల్ ట్రైలర్ ఇటీవల విడుదలై ఆకట్టుకుంది. సమంత పై ప్రస్తుతం చిత్రీకరణ సాగుతోంది.

# చరణ్ హాలీవుడ్ డెబ్యూ వెనుక ఆమె?



బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకొని ప్రస్తుతం హాలీవుడ్ లో రాణిస్తున్న అందాల భామ ప్రియాంకా చోప్రా. ఈ అమ్మడు హాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్స్ చేసుకుంటూ వెళ్తుంది. మ్యాట్రిక్స్ లాంటి సిరీస్ లో కూడా ఆమె కీలక పాత్రలో నటించింది. ఇక హాలీవుడ్ లో స్టార్ క్యాస్టింగ్ కంటే మల్టీ స్టారర్ చిత్రాలు ఎక్కువగా వస్తాయనే సంగతి తెలిసిందే. అయితే ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అనే బ్రాండ్ తెచ్చుకున్న రామ్ చరణ్ ప్రస్తుతం హాలీవుడ్ డెబ్యూ కోసం ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తుంది.ఇప్పటికే హాలీవుడ్ ఎంట్రీకి సంబంధించి ఒక ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయ్యిందని త్వరలో గుడ్ న్యూస్ వింటారని రామ్ చరణ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఇదిలా ఉంటే తాజాగా ప్రియాంకా చోప్రా ప్రీ ఆస్కార్ పార్టీని ఏర్పాటు చేసింది. దానిలో రామ్ చరణ్ ఉపాసన ప్రత్యేకంగా మెరవడం విశేషం. ఈ సందర్భంగా ప్రియాంకా చోప్రాతో కలిసి తీసుకున్న ఫోటోలని కూడా ఉపాసన షేర్ చేసింది.ఇదిలా ఉంటే రాజమౌళి రామ్ చరణ్ కంటే ఎక్కువగా తారక్ ని హాలీవుడ్ లో ప్రమోట్ చేసే ప్రయత్నం చేస్తున్నారట. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ తన సోర్స్ ఉపయోగించుకొని ప్రియాంకా చోప్రా ద్వారా హాలీవుడ్ డెబ్యూ కోసం ప్రయత్నాలు ట్రై చేస్తున్నారట.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com